# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి/హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 190, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 20 - సెప్టెంబర్ - 2024


## రష్యా ఆయుధాగారాలపై ఉక్రెయిన్ భీకర దాడి

భారీ పేలుళ్లతో ఆ ప్రాంతం దద్దరిల్లింది

టోరోపెట్స్‌లో ఉన్న రష్యా ఆయుధ గిడ్డంగులను ధ్వంసం చేశాం

ఉక్రెయిన్ డ్రోన్ల దాడులతో మిస్సైళ్లు పేలిపోయి 6 కిలోమీటర్ల ప్రాంతమంతా మంటలు



## ప్రశాంతంగా తొలి దశ ఎన్నికలు

జమ్ము, కశ్మీర్‌లో 59% పోలింగ్

తొలిసారిగా జరుగుతోన్న అసెంబ్లీ ఎన్నికల్లో తొలి దశ ఎన్నికలు

సెప్టెంబరు 25, అక్టోబరు ఒకటవ తేదీన మరో రెండు దశల్లో పోలింగ్

అక్టోబరు 8న ఓట్ల లెక్కింపు




‘చంద్రయాన్-4’కు ఆమోదం తెలియజేసిన కేంద్ర కేబినెట్

## అంతరిక్షంలో మన జైత్రయాత్ర

ప్రభుత్వం రూ.2,104.06 కోట్లు ఖర్చు

చంద్రయాన్-4 స్పేస్‌క్రాఫ్ట్ అభివృద్ధి, లాంచింగ్ బాధ్యతను ఇస్రోకు




## చంద్రబాబు దేనికీ భయపడరు



విపక్షంలో ఉన్న సమయంలోనూ ఆయన కళ్లలో భయం కనిపించలేదు

అక్రమ కేసులో అరెస్టయి జైల్లో ఉన్న సమయంలో చంద్రబాబు గుండె ధైర్యాన్ని చూశా

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు

మూడు పార్టీల ఎమ్మెల్యేలతో సమావేశమైన సీఎం చంద్రబాబు

### ఇసుక రవాణాలో ఎమ్మెల్యేలు

# జోక్యం చేసుకోవద్దు

వలంటీర్లు-సచివాలయాలపై ఏపీ సర్కారు సంచలన నిర్ణయం

- కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సున్నిత హెచ్చరిక ..ఎందుకంటే..!
- మంగళగిరిలో ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో ఎమ్మెల్యేలకు చంద్రబాబు హిత బోధ
- ఉచిత ఇసుక విధానం విజయవంతం అయ్యేందుకు సహకరించాలి




అమరావతి: కూటమి నేతలకు సీఎం చంద్రబాబు సున్నిత హెచ్చరిక జారీ చేశారు. మంగళగిరిలో బుధవారం ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. ఇసుకలో జోక్యం చేసుకోవద్దని ఎమ్మెల్యేలకు సూచించారు. ఉచిత ఇసుక విధానంపై ప్రతిపక్షం నుండి విమర్శలు వస్తున్న నేపథ్యంలో చంద్రబాబు చేసిన కామెంట్స్ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఉచిత ఇసుక విషయంలో జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవని పరోక్షంగా చంద్రబాబు హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పిదాలపై ఇప్పటికే విచారణ జరుగుతోందని అన్నారు. నియోజకవర్గాల్లో ఇసుక విషయంలో జోక్యం చేసుకోకుంటే రాబోయే రోజుల్లో మన గెలుపునకు అదే దోహదం చేస్తుందన్నారు. కూటమి ఎమ్మెల్యేలు ఉచిత ఇసుక విధానం జయప్రదం చేసేలా సహకరించాలని చంద్రబాబు కోరారు. ఇదే సందర్భంలో అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు తదితర విషయాలపైనా ప్రసంగించారు. మిగతా..2లో

## రాష్ట్రంలోని 8 లక్షల హెక్టార్లలో వరద ముంపు



- వరద ముంపులో ఏపీకి ఆరో స్థానం
- దక్షిణాది రాష్ట్రాల్లో తొలి స్థానం
- కృష్ణా, గోదావరి నదుల నుంచి ఏపీకి పదేపదే వరద ముప్పు
- నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ వెల్లడి

అమరావతి: దేశంలో వరదలు, తుపాన్ల వల్ల ముంపునకు గురవుతున్న రాష్ట్రాల్లో.. ఆంధ్రప్రదేశ్ ఆరో స్థానంలో నిలిచింది. దక్షిణాది రాష్ట్రాల్లో ఏకంగా మొదటి స్థానంలో నిలిచిందని నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ, జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్ వెల్లడించింది. 1998 నుంచి 2022 వరకు వివిధ రాష్ట్రాల్లో సంభవించిన వరదలు, తుపాన్ల వల్ల జరిగిన మిగతా..2లో

## తెలంగాణ తలసరి ఆదాయం 193.6 శాతం



- తెలంగాణ.. సంపన్న రాష్ట్రం!
- జాతీయ సగటు కంటే ఎక్కువ తలసరి
- తర్వాత కర్ణాటక, తమిళనాడు, కేరళ
- దేశ జీడీపీలో 30 దక్షిణాది రాష్ట్రాల నుంచే..
- ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి నివేదిక

# సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ నదిపై ప్రత్యేక ఫోకస్

- నోటీసులు.. వీకెండ్‌లో కూల్చివేతలు
- 400 ఏళ్ల కిందట మూసీ నది.. భాగ్యనగరానికి ఒక వరం
- నార్సింగి-నాగోల్ మధ్య ఏకంగా 12 వేల ఆక్రమణలు
- మూసీని అందంగా తీర్చిదిద్ది.. ప్రపంచ దేశాలను ఆకర్షించేలా చేస్తా

## మూసీ నదిపై హైడ్రా ఫోకస్..




హైదరాబాద్: మూసీ నది అంటే.. మనకు మురికి కాలువ గుర్తొస్తుంది. కానీ 400 ఏళ్ల కిందట మూసీ నది.. భాగ్యనగరానికి ఒక వరంలా ఉండేది. నీటి కొరత ఉండేది కాదు. స్వచ్ఛమైన మంచినీరు ఆ నదిలో లభించేది. మరి ఇప్పుడో.. నది చుట్టూ ఆక్రమణలే. అసలు నది సైజ్ పూర్తిగా మార్చేశారు. నార్సింగి-నాగోల్ మధ్య ఏకంగా 12 వేల ఆక్రమణలు జరిగినట్లు హైడ్రా తేల్చింది. ఇక ఎందుకు ఊరుకుంటుంది? ప్రక్షాళన మొదలుపెట్టింది. గురువారం నుంచి అక్రమాలపై నోటీసులు పంపనుంది. తర్వాత వీకెండ్‌లో కూల్చివేతలు ఉంటాయి. మీకు తెలుసుగా సీఎం రేవంత్ రెడ్డి.. మూసీ నదిపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. మూసీని అందంగా తీర్చిదిద్ది.. ప్రపంచ దేశాలను ఆకర్షించేలా చేస్తామన్నారు. దీనిపై ఆయన స్పెషల్ ఆసక్తి చూపిస్తున్నారు. విదేశీ బృందాలతో కూడా దీనిపై చర్చించారు. కాబట్టి.. ఆయన వెనక్కి తగ్గే ప్రసక్తే ఉండదు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యడానికి కూడా రెడీ అవుతున్నారు. వారం నుంచి హైడ్రా అధికారులు.. మూసీ నది ఆక్రమణలపై సర్వే చేశారు. మిగతా..2లో




## కేసీఆర్ చరిత్రను చెరిపేయాలనుకోవడం భ్రమే

దాచేస్తే దాగని ప్రగతి

టీఎస్-ఐపాస్‌తో రాష్ట్ర పారిశ్రామికం పరుగులు

కాంగ్రెస్ సర్కార్ లెక్కలే నిదర్శనం

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: పదేండ్ల కేసీఆర్ పరిపాలనలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి పరుగులు పెట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అది తాను చెబుతున్నది కాదని స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా మిగతా..2లో

### అన్ని ఎన్నికలకూ ఒకే ఓటరు కార్డు

# ఒకే ఓటరు జాబితా

**జమిలి అమలైతే.. తొలుత లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు**




న్యూఢిల్లీ: జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ కమిటీ సమర్పించిన నివేదికను కేంద్ర క్యాబినెట్ గురువారం ఆమోదించడంతో.. ఈ అంశంపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. 2029లో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే అందుకు తగిన సన్నాహాలు ఇప్పటి నుంచే జరపాలని భావిస్తున్నమోదీ ప్రభుత్వం.. శీతాకాల సమావేశాల్లోనే ఈ మేరకు బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. కొత్త విధానం ప్రకారం.. ఒక ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే పడిపోయి, ఎన్నికలు జరపాల్సి వస్తే.. అప్పుడు ఏర్పడే ప్రభుత్వం అయిదేళ్లలో మిగిలిన మూడేళ్ల కాలం వరకే కొనసాగుతుంది. దీనివల్ల అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడంపై ప్రతిపక్షాలకు అంత ఆసక్తి ఉండదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపిన వివరాల ప్రకారం.. జమిలి ఎన్నికలు మిగతా..2లో

## మొదటిసారి వచ్చాను కాబట్టి సున్నితంగా చెబుతున్నాను



- రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌ను సందర్శించిన సంజయ్
- భోజనం, టాయిలెట్లపై ఫిర్యాదు చేసిన విద్యార్థులు
- మన పిల్లలకు ఇలాంటి భోజనమే పెడతామా? అని బండి సంజయ్ నిలదీత

### తిరుమల లడ్డూ ప్రసాదంపై

# టీడీపీ, వైసీపీ నీచ రాజకీయాలు

- తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం
- లడ్డూ తయారీకి జంతువుల నూనెలు వాడారన్న సీఎం చంద్రబాబు
- చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల
- సీఎం వ్యాఖ్యలు తిరుమల పవిత్రత, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయి



తిరుపతి: తిరుమల శ్రీవెంకటేశ్వరుడి ప్రసాదం లడ్డూపై తీవ్ర రాజకీయ దుమారం నడుస్తోంది. ఈ పవిత్రమైన లడ్డూ ప్రసాదం తయారీకి జంతువుల నూనెలు వాడారని స్వయంగా సీఎం చంద్రబాబు నాయుడు ఆరోపణలు చేయడం కలకలం రేపింది. మిగతా..2లో

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి
# ఎస్ఐ బొజ్జ మహేష్




ఎల్లారెడ్డి, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రం లో ఈ నెల 28 న నిర్వహించే లోక్అదాలత్ ను ఎల్లారెడ్డి మండలంలోని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ బొజ్జ మాహేష్ అన్నారు. గురువారం ఎస్ఐ మీడియాతో మాట్లాడుతూ లోక్ అదాలత్ లో సమస్యను సత్వరంగా పరిష్కరించుకోవచ్చున్నారు. కక్షిదారులు రాజీకి ఆమోదయోగ్యమైన క్రిమినల్, సివిల్, చిన్న చిన్న కుటుంబ కలహాలు, సరిహద్దు వివాదాలు, దొమ్మి కేసులు మొదలైన వివాహ, కుటుంబ తగాదాలు, రోడ్డు ప్రమాదాలు, చిట్ ఫండ్స్, ఎలక్ట్రిసిటీ, ట్రాఫిక్ కేసులు ఇతర కేసులపై లోక్అదాలత్ వేదిక ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా విముక్తి చెందాలంటే లోక్ అదాలత్ లో రాజీ మార్గం ఎంచుకోవడం ఉత్తమం అన్నారు. కక్షిదారులు రాజీ కుదుర్చుకొని నేర రాహిత మండలంగా తీర్చిదిద్దాలన్నారు. కేసులలో ఇరుక్కొని కోర్టుల చుట్టూ సంవత్సరాలుగా తిరిగే బదులు లోక్ అదాలత్ లో రాజి చేయదగిన కేసులలో పోలీసు అధికారులు, పెద్దల సమక్షంలో మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకోని ఇరువురి మధ్య సఖ్యత పెంచుకోవచ్చున్నారు.

## సిబిఐటి సహాయ ఆచార్యుడుకి జెఎన్టియూ
### హైదరాబాద్ నుంచి కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్‌లో డాక్టరేట్



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా సైన్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పి.వసంత్ సేన కు ఈ నెల 12వ తేదీన హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ (జెఎన్‌టియుహెచ్) నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో డాక్టరేట్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. వసంత్ సేన జెఎన్టియూ హైదరాబాద్ ప్రొఫెసర్ మరియు పరీక్షల అదనపు కంట్రోలర్ పి. సమ్మూలాల్ మార్గదర్శకత్వంలో పరిశోధన చేశారు. తన పరిశోధనలో "స్మార్ట్ వాటర్ గ్రిడ్‌లో డీప్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్‌ని ఉపయోగించి లీకేజ్ డిటెక్షన్, లోకలైజేషన్ మరియు వినియోగానికి గ్రాఫ్-ఆధారిత ప్రిడిక్షన్ మోడల్" ని అభివృధి చేశారు మరియు తన పరిశోధనలో స్మార్ట్ వాటర్ గ్రిడ్‌లో డీప్ లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఉపయోగించి అధునాతన అల్గారిథమ్‌లను కూడా అభివృద్ధి చేశారు. ఇది నీటి డిమాండ్ అంచనా మరియు నిర్వహణలో భవిష్యత్ అనువర్తనాలకు ఉపయోగబడుతుంది. పి.వసంత్ సేన తన గ్రాడ్యుయేషన్ వరకు తెలంగాణ రాష్ట్రము ఆదిలాబాద్ జిల్లాలోనే చేసారు. పి.వసంత్ సేన స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, జెఎన్టియూ హైదరాబాద్ నుండి తన మాస్టర్ ఆఫ్ టెక్నాలజీని అభ్యసించారు. తన అకడమిక్ సాధనలను కొనసాగిస్తూ, అతను ఇప్పుడు తన పిహెచ్‌డిని విజయవంతంగా పూర్తి చేయటం పట్ల జెఎన్టియూ హైదరాబాద్‌లోని కంప్యూటర్ సైన్స్ %ద% ఇంజనీరింగ్ విభాగంలో సిబ్బంది, సీబీఐటీ ఎఐ మరియు డిఎస్ విభాగాధిపతి ప్రొఫెసర్ కె.రాధిక, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.నరసింహులు మరియు సహచరులు అభినందిచారు.

## అన్ని ప్రభుత్వాలు చేసేది ఒక్కటే...
### ఆదే ధర పెంచుకుంటూ పోవటమే





(రచయిత : డాక్టర్ జీఎన్ఆర్ ప్రసాద్, హైదరాబాద్)

హైదరాబాద్, (శుభోదయం న్యూస్ ): మనమందరం గత ఐదు రోజుల నుంచి కేంద్ర ప్రభుత్వం వంట నూనెల పై 20 శాతం ప్రాథమిక కస్టమ్స్ సుంకాన్ని విధించింది అని వార్త వింటున్నాము. ఇది మూడు నూనెలపై మొత్తం దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుండి 27.5 శాతానికి పెంచింది ఎందుకంటే ఈ చర్య రైతులు సోయాబీన్ మరియు రావ్ సీడ్ వంటలకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందే అవకాశాన్ని వుంటుంది. మన దేశం వంట నూనె డిమాండ్‌లో 70 శాతానికి పైగా దిగుమతుల ద్వారా వస్తుంది ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా మరియు థాయిలాండ్ నుండి పామాయిల్ కొనుగోలు చేస్తున్నాము మరియు అర్జెంటీనా, బ్రెజిల్, రష్యా మరియు ఉక్రెయిన్ నుండి సోయాయిల్ మరియు సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను దిగుమతి చేస్తున్నాము. మన వంట నూనెలు దిగుమతులు 50 శాతం కంటే ఎక్కువ పామాయిల్‌ను కలిగి ఉన్నాయి, కాబట్టి భారతీయ సుంకం పెంపు వచ్చే వారం పామాయిల్ ధరలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని స్పష్టంగా తెలుస్తుంది. ఈ పెంపు వల్ల నూనెల మీద కాకుండా అన్నింటా మీద చూపుతుంది. ఎందుకంటే ప్రతి తినుబండరాలులో నూనె తప్పకుండ ఉంటుంది. మన ఉదయం అల్పాహారం నుంచి రాత్రి డిన్నర్ వరకు ప్రతి తినే ప్రదార్థం లో నూనె వుండే అవకాశాలు ఎక్కువే. మరి మరి ఆ పదార్తలు తయారుచేసవాళ్ళకి ఈ పెంచిన డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది. ఆది మన దగ్గర నుంచే వసూళ్లు చేశారు. ఆ విధంగా ప్రతి వస్తువు యొక్క ధర పెరుగుతుంది. గత 78 సంవత్సరము నుంచి ఎటువంటి మార్పు లేదు . మనందరం ను ఈ ప్రభుత్వం నచ్చకపోతే ఇంకో ప్రభుత్వం అంటాం. కానీ ప్రభుత్వాలు చేసేది ఒక్కటే ఆదే ధర పెంచుకుంటూపోవటం. గత వారంలో తెలంగాణ ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్ ముందట చాల స్పష్టం గా చెప్పింది. ధనిక మరియు పేదరికాల మధ్య దూరం పెరుగుతుంది. ప్రభుత్వలు తీసుకొనే ఇటువంటి నిర్ణయాలు వల్ల దూరం పెరుగుతుంది తప్ప తగ్గదు.

## అడ్డగూడూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు..




అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీని చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే ఉద్దేశంతో నేడు ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులను అడ్డగూడూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.అనంతరం లిమాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణలో ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూపాయలు 2 లక్షల రూపాయలు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు తప్పా ఇసుమంతాయిన అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు.ఇప్పటికయిన రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల బిసి సెల్ మండల అధ్యక్షులు కదారి సైదులు, పట్టశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి, బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,పట్టశాఖ యువజన విభాగం అధ్యక్షుడు గూడెపు నరేష్, నాయకులు బాలెంల రాజు,బిఆర్ఎస్ బిసి సెల్ మండల కార్యదర్శి పయ్యావుల మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# పాత గోడకు కొత్త సున్నం వేసిన తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు..

మండల టిఆర్ఎస్ నాయకుల విమర్శ..







రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ ఉమ్మడి మండలు గోరి కొత్తపల్లి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పాత గోడకు కొత్త సున్నం వేసిన తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని నూతన గోరి కొత్తపల్లి మండల ఇన్చార్జి నాయకులు మాజీ ఎంపీటీసీ ఎంఏ హమీద్ విమర్శించారు. మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయ భవనాలకు అప్పటి టిఆర్ఎస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి రు .3 కోట్ల మంజూరు చేసి ప్రభుత్వాలు అంచనాలతో కలెక్టర్ సమక్షంలో ప్రారంభించిన శిలాఫలకం ను విస్మరించి ఇప్పటి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం మరోచోట శిలాఫలకం ఏర్పాటు చేసి శంకుస్థాపనలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనమని వారు ఎద్దెవ చేశారు. రెండు చోట్ల శిలాఫలకాల శంకుస్థాపనల పట్ల నూతన గోరి కొత్తపల్లి మండల టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ హమీద్ గురువారం విలేకరులతో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వ ఆయాంలో గోరికొత్తపల్లి మండల కేంద్రంలో గత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఎంతో కష్టపడి ప్రజల కోరిక గోరి కొత్తపల్లి గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేసినా రని, ఆ తర్వాత వెంటనే తాసిల్దార్ కార్యాలయాన్ని భవన నిర్మాణానికి ప్రభుత్వ లాంజనాలతో కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులతో మాజీ ఎమ్మెల్యే గండ్ర ప్రజల సమక్షంలో శంకుస్థాపన చేయడం జరిగిందని,ఆ తర్వాత ఒక ప్రభుత్వ పాఠశాలలో ఒక గదిలో తాసిల్దార్ కార్యాలయాన్ని కూడా హడావుడిగా ప్రజల సౌకర్యం కోసం పాఠశాలలో ఏర్పాటు చేయించి ,ఎంతో ఆర్భాటంగా ఎంతో మంత్రుల తో వాటిని ఏర్పాటు చేసిన తర్వాత, శంకుస్థాపన చేసిన స్థలాన్ని కాకుండా మరోచోట ఎమ్మార్వో, ఎంపీడీవో భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేయడం సోచనీయమన్నారు. మండలంలోని గ్రామాలకు అనుకూలంగా ఉన్న పాత జిల్లా పలకల వద్ద కాకుండా రాజకీయ దురుద్దేశంతోటి ఇప్పటి శాసనసభ్యులు ఏమాత్రం ఆలోచించకుండా వేరే ఒకచోట మరి ప్రభుత్వ ల్యాండ్ అది తక్కువ 25 స్థలములో మరి హడావుడిగా ఏర్పాటు చేయడం యొక్క ఆంతర్యం ఏందో మరి అర్థం కావట్లేదు వారు వెలుబుచ్చారు. నూతన మండల కేంద్రంలో శంకుస్థాపన చేయదలచుకుంటే మరిన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభించడానికి ప్రజలకు అవసరమైన కస్తూర్బా హాస్టల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది పోలీస్ స్టేషన్ , ఇతర ప్రభుత్వ కార్యాలయలకు అవసరం ఉన్న అవన్నీ వదిలిపెట్టి మరి 391 సర్వే నెంబర్లు పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని మరి టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు గండ్ర వెంకటరమణారెడ్డి గత ప్రభుత్వం పెద్ద శాసనసభ్యులు ప్రారంభించిన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది మరి వాటిని కూడా చేయొచ్చు కదా అని నాయకులు హమీద్ ప్రశ్నించారు.అవన్నీ పక్కనపెట్టి హడావుడిగా కొంతమంది రాజకీయ దురుద్దేశంతోటి కావాలని ఈ ప్రాంతం డెవలప్ అయితది అనే ఉద్దేశం ఇక్కడ నిర్మించే భవనాల ను తీసుకుపోయి వేరే చోట ఎక్కడో దాన్ని శంకుస్థాపనలు చేయడమనేది , అది గత ప్రభుత్వాలయంలోనే మంజూరైన నిధులతో శంకుస్థాపనలు చేయడం మూర?త్వం అన్నారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అప్పటి శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి వారు ఎంతో ఆర్భాటంగా మరి ఒక వెయ్యి మందితోటి ప్రారంభించిన శంకుస్థాపన చేసినటువంటి దాన్ని ఈరోజు మరి విస్మరించడం అనేది అది కరెక్ట్ కాదని, ఎందుకంటే మా ఒక విలేజ్ కోసం కాదు ఇది మండల కేంద్రంలో పాటు పలు గ్రామాలకు ఉంటుందన్న ఉద్దేశంతో దూర దృష్టితో మాడల్ మండలంగా తీర్చిదిద్దాలనిది గత ప్రభుత్వం ఉద్దేశం అన్నారు. ఈ మండల కేంద్రంలో కాకుండా ఈ చుట్టుపక్కల గ్రామాల జగ్గయ్యపేట, సుల్తాన్పూర్, వెంకటేశ్వర పల్లి, కొనరావుపేట్, కొత్తపల్లి, నిజాంపల్లి కూడా మరి ఎంతో సౌకర్యం ఉండే విధంగా మేము ఆలోచిస్తున్నామని, మరి ఎంతో దూర దృష్టి తోటి ఎంతో ఒక మోడల్ మండల్ గా చూడాలని ఉద్దేశం కొద్దీ ఎంతో దూరం మరి ఆరోజు ఇక్కడైతే బాగుంటది ఒక సమీకృత కార్యాలయాల్లోగా ఏర్పాటు చేయవచ్చు 8 ఎకరాల స్థలంలో ప్రభుత్వ భూమిలో అన్ని ఆఫీసులు కట్టి ఎంతో వైభవంగా అందుబాటులో ఉండే విధంగా చూసేందుకు చేసిన ప్రయత్నం రాజకీయ అభివృద్ధితో మరోచోట నిర్మించడం అభివృద్ధిని విస్మరించడం అవుతుందని హమీద్ ఆరోపించారు. ఎంతో ఆనందంగా ఎంతో అందంగా కనిపించే ఈ గ్రామాన్ని ఇప్పుడు దాన్ని వేరే చోట పెట్టడం అనేది చాలా బాధాకరమైన విషయంమని, వెంటనే ప్రభుత్వం, కలెక్టర్ మరోసారి ఆలోచన చేయాలని డిఆర్ఎస్ శ్రేణులు కోరారు. ప్రజలకు సౌకర్యంగా ఉండే స్థలంతో పాటు దాతల సహకారం లేకుండా స్థలం కలిగి ఉన్న కసన్ కుంట ప్రభుత్వ కార్యాలయ సంకృత భవనాల నిర్మాణలకు , వివిధ గ్రామాల ప్రజలకు బిఆర్ఎస్ మండల ఇన్చార్జగా కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎమ్ ఏ హమీద్, బట్టు శ్రీనివాస్, నిమ్మల శంకర్, కనుగంటి శ్రీనివాస్, వనం శ్రీనివాస్, ఓరుగంటి రమేష్, బరిగేలా ఎల్లాస్వామి, ఇర్ల కుమార్, కుమ్మర్లకుంట్ల వెంకటేష్, జీగారి అశోక్, బోయిని తిరుపతి, కొముర్రాజు వెంకన్న, మారబోయిన చందు జగ్గయ్యపేట సుల్తాన్పూర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో అన్నదాన కార్యక్రమం....



దోమ, (శుభోదయం న్యూస్ ):మోత్కూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో అన్నదాన కార్యక్రమం చేసిన దాతలు గూడ మొగులయ్య, బైండ్ల రమేష్, సండి సారంగి, మైసమ్మ టెంపుల్ దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. వారికీ అంబేద్కర్ యువజన సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

## బాసుపల్లిలో ఘనంగా వినాయక నిమజ్జనం



దోమ, (శుభోదయం న్యూస్ ):రూ61వేల రూపాయలు లడ్డును గొల్ల రాములు కైవసం చేసుకొన్నాడు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మోత్కూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ యువకులకు 50 కుడుతలు అందించిన గూడ సతీష్ ఆర్మీ.....



**దోమ, (శుభోదయం న్యూస్ ): మోత్కూర్ గ్రామంలో ఎస్సీ కాలనీ వాసులకు యువకులకు ,పిల్లలకు, అందరికీ కలిపి 50 కుడుతలు అందించిన గూడ సతీష్ ఆర్మీ.**

## 20 ఏళ్లుగా టేక్మాల్ విద్యుత్ శాఖలో బదిలీ ఎరుగని ఉద్యోగి.!



టేక్మాల్, (శుభోదయం న్యూస్):ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణం. ఒకే చోట దీర్ఘకాలంగా పనిచేయడం అనేది సామాన్యమైన విషయం కాదు. ఐదారేళ్లకు ఒక సారి ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల ప్రక్రియను చేపడతాయి. నిబంధనలకు లోబడి ఉద్యోగులు ఒక చోటు నుంచి మరో చోటికి వెళ్లాల్సి ఉంటుంది. ఏశాఖ ఉద్యోగి అయిన ఎంత పెద్ద రాజకీయ పలుబడి ఉన్న బదిలీలు సహజం కానీ గత 20 ఏళ్లుగా బదిలీ ఎరుగని ఉద్యోగి ఉన్నారంటే నమ్మరు ఇది నమ్మాలి అక్షరసత్యం. ఉద్యోగికి 5 ఏళ్ళు లేదా 6 ఏళ్లు బదిలీలు అవుతాయి. ఓ ఉద్యోగి 20 ఏళ్లు ఒకే చోట ఆ కుర్చికే పరిమితం అయి రాజు నేనే మంత్రి నేనే అంటూ ఆదిపత్యం చేస్తున్న తీరు ఇది. ఇది ఎక్కడో మారు మూల ప్రాంతంలో కాదు మెదక్ జిల్లా టేక్మాల్ మండల విద్యుత్ శాఖలో బదిలీ ఎరుగని ఉద్యోగి లీలలు వెలుగు చూస్తున్న వైనమిది. స్కోర్లో ఆపరేటర్గా మొదలుకొని, 2007లో జెయల్యమ్, ఎయల్యంగా, లైన్మెన్గా,లైన్ ఇన్స్పెక్టర్గా విధుల్లో చేసిన పాపన్నపేటకు వెళ్లిన డిప్యూటేషన్పై తిరిగి టేక్మాల్లోనే విధులు నిర్వర్తిస్తూ డిప్లొమాతో సబ్ ఇంజనీర్ ఉద్యోగిగా మారారు. మండల ఇంచార్జ్ ఎఈగా బాధ్యతలు సైతం చేశారు. ఉద్యోగంలో ప్రమోషన్లు తీసుకున్న మండలాన్ని విచ్చి పెట్టలేదు. ప్రస్తుతం నబ్ ఇంజనీర్గా కొనసాగుతున్నారు. అంత వరకు బాగనే ఉంది. 2007 నుండి 2024 వరకు మండల కేంద్రమైన టేక్మాల్లోనే విధులు నిర్వర్తిస్తున్నాడు. బదిలీల నిబంధనాలను తుంగలో తొక్కి 17 ఏళ్లుగా టేక్మాల్ లో ఆ కుర్చికే పరిమితం అయి మండలంలో విద్యుత్ శాఖలో పెత్తనం చెలాయిస్తున్నదని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈయన తో పాటు పని చేసిన పలువురు ఉద్యోగులు బదిలీ అయి వివిధ మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. గత ప్రభుత్వంలోని మండల నాయకులతో ఉంటూ బదిలీని తప్పించుకున్నారు. ప్రభుత్వం మార్పు కాగానే బదిలీ జరగ వద్దనే ఉద్దేశ్యంలోనే ఆయనకు అనుకులంగా ఉన్న కొంత మంది నాయకులు అధికార పార్టీ తీర్థం పుచ్చుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడినే అంటూ మళ్లీ ఐదేళ్లు తనకు దొక లేదనే భావాన్ని చూపుతున్నట్లు తెలిసింది. అంతా ఆయన మాముళ్ల మత్తు మహిమా మరీ. ఈయన ద్వీపాత్రాభినయంలో ఉంటూ ఉద్యోగ విధులతో పాటు బినామీల పేరుతో కూడిన విద్యుత్ కాంట్రాక్టర్ అవతారంలో వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయాలుగా కొనసాగిస్తు వచ్చిన దాంట్లో కాస్తో కుస్తో సంబంధిత అధికారుకారులకు ముడుపులు అందజేస్తున్నారన్న విమర్శలు చాల వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన కొంత మంది పనులు చేయక పోవడంతో ఆ పార్టీల్లో ఆయనదే పెత్తనం, ఈ పార్టీల్లో కూడ ఆయనద్దే పెత్తనమా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది .ప్రభుత్వ ఉద్యోగులను బదిలీలు చేయక ఇబ్బందులు పడుతూ బదిలీలు చేయమని వేడుకుంటారు. కానీ ఈ ఉద్యోగి బదిలీ అసలు వద్దు సొంత మండలమే ముద్దు అంటూ పట్టు వదలని విక్రమార్కుని వలే సంపాదన ధ్యేయంగా ఉన్నతాధికారులకు మాముళ్ల మత్తులో నిద్ర పుచ్చి ముందుకు సాగుతున్న ఆ ఉద్యోగి తీరు వర్ణించడం వర్ణాతీతం.

## శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని నిమజ్జనం



టేక్మాల్, (శుభోదయం న్యూస్): టేక్మాల్ మండల పరిదిలోని దన్నారం గ్రామంలో శ్రీ రామ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని గురువారం రోజు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బాగారెడ్డిగారి శ్రీధర్ రెడ్డిగారు ప్రత్యేక పూజలు చేశారు.వినాయక మండపం నిర్వహికులు ఆయనకు శాలువతో సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ యూత్ సభ్యులు,మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాచరం సిద్దు, లాడే అంతయ్య, లాడె శ్రీశైలం, లాడే రాములు, బాచారం అశోక్, చాకలి రాములు, కర్రే దతు, పెద్దాల వెంకటేశం, పెంట ప్రసాద్, కాధులూరి భాస్కర్, మన్నే మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంబాలదిన్నె హైస్కూల్ నందు జరిగిన పౌష్టికాహార మాసోత్సవాలు

## ఎంవీఎస్ పార్వతి(సెక్టార్ సూపర్వైజర్)



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కంబాలదిన్నె హైస్కూల్ నందు పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ గోళ్ళ పద్మజ అధ్యక్షతన నిర్వహించబడినవి. పోషక పదార్థాలను అంగన్వాడి కేంద్రంలో లోగో రూపంలో ప్రదర్శించి వాటి యొక్క




ఆవశ్యకతను, వాటిలో ఉండే పోషకాలను తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించడ మైనది. అన్ని రకాల పోషక పదార్థాలను తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఏవి లోపించిన పోషకార లోపం కలుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీల నుండి పిల్లలు, కౌమారదశ పిల్లల వరకు అన్ని రకాల ఆహార పోషకాలను కలిగే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక పదార్థాలతో పాటు చిరు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకోవాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తప్పక పంపాలని అన్నారు. గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించడ మైనది. కార్యక్రమంలో ఎమ్మెస్ కే శైలజ, కవిత, భాగ్యలక్ష్మి, గీతాంజలి, ఆదిలక్ష్మి, అనూష, టి రాజ్యం, రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ - ఉన్ - నబీ సందర్భంగా ఊరేగింపు



రామగుండం: సెప్టెంబర్19, (శుభోదయం న్యూస్) గోదావరిఖని పట్టణంలో గురువారం రోజున మహ్మద్ ప్రవక్త సల్లెవలె వసల్లం జన్మదినాన్ని పురస్కరించుకుని మిలాద్ - ఉన్ - నబీ పండుగ సందర్భంగా తన్ జిమ్ అహెలే సున్నత్ వల్ జమాత్ కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 10గంటలకు గోదావరిఖని గాంధీనగర్ లో నురానిమదర్సా నుంచి గాంధీనగర్, కళ్యాణ్ నగర్, రీగల్ షూ మార్ట్ మీదుగా చౌరస్తా వరకు ఊరేగింపు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో జరిగిన సమావేశంలో మదీన మజీద్ మౌలాన మహ్మద్ షహదత్ హుస్సేన్ మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ఐకమత్యం, సోదర భావం,ధర్మ మార్గంలో నడవడం, జీవన విధానంపై చేసిన మార్గదర్శనం ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తన్జమ్ ప్రధాన



కార్యదర్శి మహ్మద్ హస్సేన్ చిస్తి మాట్లాడుతూ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని, ప్రవక్త ఒక్క ముస్లీంలకే కాదు ఆయన ప్రపంచం మొత్తానికిఆదర్శ ప్రాయంగా నిలిచారని చెప్పారు. అలాగే తన్జమ్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ హబీబ్ మాట్లాడుతూ ప్రవక్త అనంత కరుణామయుడని, విశ్వశాంతి నిమిత్తం అల్లాహ్ ప్రవక్తను ఆఖరి ప్రవక్తగా ఎంపిక చేసినట్టు చెప్పారు. తబీమ్ అధ్యక్షులు సయ్యద్ హబీబ్నాయకత్వంలో మరియు ప్రధాన



కార్యదర్శి మహ్మద్ హస్సేన్ చిస్తి ఆధ్వర్యంలో ఈ ఊరేగింపుఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో తన్ జిమ్ గౌరవ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్, షేక్ హాజి అలీ,ఉపాధ్యక్షులు, న్యాయవాది ఉమర్, గులాం సాబ్రి, కోశాధికారి మహ్మద్ మున్వర్, సంయుక్త కార్యదర్శులు గౌస్ బేగ్, కలీం సాబ్రి, కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫిక్, నాయకులు నాజీమోద్దీన్,వివిధ మసీదు కమిటీల అధ్యక్షులు షేక్ అలీ, రియాజ్ బేగ్, సయ్యద్ జానీ, ఖాసీం, హబీబ్ బేగ్, సర్వర్ హుస్సేన్, మౌలానా బద్రోద్దీన్, మౌలానా హబీబుల్ రహమాన్, మౌలానా అక్బర్, మీర్ జాకీర్, లియాఖత్ అలీబేగ్, మొబిన్, గౌస్, అస్లాం, ఫురా?న్, అజ్మత్ బేగ్, సర్దార్, బాజీ, ఆగ్ర తాజ్, ఫయాజ్, మొయిన్, ఖాజా హుస్సేన్, ఖాజా గయాసోద్దీన్, మహ్మద్ అఫ్రిద్ చిస్తి పాల్గొన్నారు.

# గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై రాస్తారోకో మరియు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్19, (శుభోదయం న్యూస్) ఏఐసీసీ అగ్రనేత పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారిపై ఢిల్లీ బిజెపి నాయకులు మాజీ ఎమ్మెల్యే తన్వీవింధర్ సింగ్ మరియు శివసేన పార్టీ ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ రాహుల్ గాంధీ గారి పైన నాలుక కోస్తామని చంపుతామని బిజెపి నాయకులు చేసినటువంటి వ్యాఖ్యాలను ఖండిస్తూ గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై బైఠాయించి రాస్తారోకో మరియు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, హాజరై మాట్లాడుతూ భారతదేశంలో అగ్రనేత ప్రజా



సమస్యలే గేయంగా పనిచేస్తూ జో డోయాత్ర ద్వారా దేశమంత పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న రాహుల్ గాంధీ, గారి పైన చేసినటువంటి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు రాహుల్ గాంధీ, నిత్యం ప్రజల్లో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అన్ని పార్టీల మన్ననలు పొందుతున్నాడు అలాంటి నాయకుని పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కోరుకునే ప్రసక్తే లేదని బిజెపి నాయకుల ఆఫీసులను ముట్టడిస్తామని అని హెచ్చరించడం జరిగింది. ప్రతిపక్ష నేతగా 10 సంవత్సరాల నుండి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ ప్రభుత్వాల దృష్టికి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడు వలె పనిచేసి రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రిని చేయాలని పిలుపునివ్వడం జరిగింది అంతేకాకుండా తీవ్ర వ్యాఖ్యలు చేసినటువంటి వారిపైన చర్యలు తీసుకోవాలని దీనికి బాధ్యత వహిస్తూ హెూం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, రవికుమార్, పాత పెల్లి ఎల్లయ్య, మారెల్లి రాజిరెడ్డి, దీటి బాలరాజు, బొమ్మక రాజేష్, పెద్దెల్లి ప్రకాష్ కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, గట్ల రమేష్, దాసరి సాంబమూర్తి, యాకూబ్, దాసరి విజయ్, బాల రాజ్ కుమార్, కౌతమ్ సతీష్, శ్రీనివాస్ రెడ్డి, ఉదయరాజ్, ఆడెపు రవి, మాలెం మధు, హనుమ సత్యనారాయణ, గుండేటి శంకర్, తిరుపతి రెడ్డి, గుమ్మడి రవి, గడ్డం శేఖర్, కంకణాల రాజు, సాయి, బొంతల లచ్చన్న, మోహిద్ సన్ని, ఉల్లంఘిల రమేష్, బాబు మియా, గడ్డం శీను, సతీష్ గౌడ, వరలక్ష్మి, శాంత కుమారి, పద్మ, అల్లి శంకర్, తిరుపతి రెడ్డి, గోవర్ధన శాస్త్రి, కుంట సది, దామక పవన్, ప్రసాద్, సుంకరి సంతోష్, గఫూర్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ కు రామగుండం ఎమ్మెల్యే శ్రీ రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గారి ఆత్మీయ సన్మానం

## హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా వేడుకలు




రామగుండం: సెప్టెంబర్:19, (శుభోదయం న్యూస్) హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో జరిగిన వివిధ కులాల ఆత్మీయ అభినందన సభలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పాల్గొని మహేష్ కుమార్ గౌడ్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎంతో






కీలకమైన పదవిని వరించిన మహేష్ కుమార్ గౌడ్ పార్టీ బలోపేతం తో పాటు ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే వ్యక్తి అని పేర్కొన్నారు. అన్ని వర్గాలతో... అందరితో ఆత్మీయంగా కలిసి ఉండే మహేష్ కుమార్ గౌడ్ కు పీసీసీ పగ్గాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రం లోని ప్రజలు ఆశించిన విధంగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో పదేళ్ల గడీల పాలన నుంచి స్వచ్ఛమైన కాంగ్రెస్ పార్టీ చేతికి ప్రజలు పరిపాలన వ్యవస్థ ను అవకాశాన్ని ఇచ్చారన్నారు. ఇదే క్రమంలో ప్రజలు ఆశించిన మేరకు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి టీం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో పార్టీని ప్రజా ప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను సమన్వయ పరచడంలో మహేష్ కుమార్ గౌడ్ అనుభవమున్న వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మంతరావు తోపాటు మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# మేము సైతం అంటూబాపట్ల సంపత్ గణపతి పరివార్ సీఎం రిలీఫ్ ఫండ్ కు 33,333వేల రూపాయలు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 19: బాపట్ల సంపత్ గణపతి పరివార్ వారందరూ కలిసి వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు 33,333వేల రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజుకి అందజేశారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు సంపత్ గణపతి పరివార్ కన్వీనర్ బాబు నాగేంద్ర బిఎస్ నారాయణ భట్ సిహెచ్ శ్రీరామ శర్మ గూడ భట్ మామిడి రాజశేఖర్ భీమా లీలా కృష్ణబుద్ధరాజు వెంకట లక్ష్మి వరప్రసాద్ బూర్లె భాగ్యలక్ష్మి భ్రమరాంబ మామిడి పద్మజ కొట్ర శ్రీదేవి కూనపురెడ్డి రామ తులసమ్మ, కొమ్మినేని ఉష, సరిత భాను దేవాదాయ ధర్మాదాయ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

# చిలంకూరు హైస్కూల్ నందు జరిగిన పౌష్టికాహార మాసోత్సవాలు

## ఎంవీఎస్ పార్వతి (సెక్టార్ సూపర్వైజర్)




ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కంబాలదిన్నె హైస్కూల్ నందు పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి అధ్యక్షతన నిర్వహించబడినవి. పోషక పదార్థాలను అంగన్వాడి కేంద్రంలో లోగో రూపంలో ప్రదర్శించి వాటి



యొక్క ఆవశ్యకతను, వాటిలో ఉండే పోషకాలను తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించడ మైనది. అన్ని రకాల పోషక పదార్థాలను తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఏవి లోపించిన పోషకార లోపం కలుగుతుందని అన్నారు. గర్భిణీ స్త్రీల నుండి పిల్లలు, కౌమారదశ పిల్లల వరకు అన్ని రకాల ఆహార పోషకాలను కలిగే ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషక పదార్థాలతో పాటు చిరు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు తీసుకోవాలన్నారు. ప్రీస్కూల్ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి తప్పక పంపాలని అన్నారు. గ్రామంలో పోషకాహార ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించడ మైనది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి , ఎం ఎల్ హెచ్ పి బి రత్నకుమారి, ఏఎన్ఎం షేక్ షకీనా, ఎంఎస్కే సరోజిని, అంగన్వాడి కార్యకర్తలు ఎలిజిబెత్, విజయ్ కుమారి, లక్ష్మీ ప్రసన్న, పద్మ కుమారి, మేరీ, ధనమ్మ, సంపూర్ణ, వెంకటలక్ష్మి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యాచరణ చేపట్టాలి..

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, సెప్టెంబర్ 19, (శుభోదయం న్యూస్):3 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి లక్ష్యంగా ఇందిరా డెయిరీ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఇందిరా డెయిరీ పై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా డెయిరీ విజయవంతంగా నిర్వహణకు గాను పాల ఉత్పత్తి, పాల సేకరణ, మార్కెటింగ్ కి రవాణా కి పకడ్బందీ ప్రణాళిక చేయాలన్నారు. ఇదివరకే డెయిరీ లకు పాల సరఫరా చేస్తున్న వారికి, గేదెల పెంపకంలో అవగాహన ఉన్నవారికి, గేదెల షెడ్డు, పశు గ్రాసం లభ్యత ఉన్నవారికి మరో యూనిట్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మధిర నియోజకవర్గ పరిధిలో 8 నుండి 10 పాల సేకరణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, కేంద్ర ఏర్పాటుకు కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ తర్వాత చిల్లింగ్ యూనిట్ కు తరలింపుకు కార్యాచరణ చేయాలన్నారు. 4 నుండి 5 వేల లీటర్ల పాల చిల్లింగ్ సామర్థ్యం గల చిల్లింగ్ యూనిట్ కి భవన గుర్తింపు చేసినట్లు, అట్టి భవనంలో చిల్లింగ్ యూనిట్ కై రెన్నోవేషన్ పనులు చేయాలన్నారు. వాహనాలు వచ్చి వెళ్ళేట్లు రోడ్ల నిర్మాణం చేయాలన్నారు. ఇందిరా డెయిరీ లో సభ్యత్వం కలిగిన 40 వేల మంది సభ్యులకు ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల వారిగా విభజన చేసి, ఆయా వర్గాల కార్పొరేషన్ల ద్వారా పాడి యూనిట్ల కొనుగోలుకు రుణ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. పాడి గేదెల యూనిట్ల ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాల చెక్ లిస్ట్ రూపొందించి, గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. లబ్ధిదారులకు ఇదివరకే షెడ్డు, పశుగ్రాసానికి భూమి ఉన్నవారైతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు సమన్వయంతో కార్యాచరణ చేసి, డెయిరీ సక్సెస్ కి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, విజయ డెయిరీ ఉప సంచాలకులు మురళీమోహన్, ఇంచార్జ్ ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల కోసం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒకరోజు జీతం విరాళం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి 10 కోట్ల చెక్కు అందజేత



రామగుండం: సెప్టెంబర్19, (శుభోదయం న్యూస్) తెలంగాణ సచివాలయంలో వరద బాధితుల సహాయార్థం సింగరేణి కాలరీస్ ఉద్యోగుల ఒక్కరోజు జీతాన్ని 10,25,65,273.18/- రూపాయలను చెక్కును సీఎం రేవంత్ రెడ్డి గారికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి తో కలిసి అందజేస్తున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌర అధ్యక్షుడు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గారు,సిఎండి బలరాం నాయక్ గారు,రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ గారు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, ఐఎన్టియుసి నాయకుడు జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటాకై టీబీజీకేస్ ఆధ్వర్యంలో జిఎం ఆఫీస్ ముందు భారీ ధర్నా



గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్) : 2023 24 సంవత్సరానికి సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి 35% లాభాల వాటాను కార్మిక వర్గానికి చెల్లించే తేదీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిలుపుమేరకు 1 ఏరియా ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం



జరిగినది. యూనియన్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను సింగరేణిలో మునిపెన్నడూ లేని



విధంగా 70 మిలియన్ టన్నుల ఉత్పత్తిని రికార్డు స్థాయిలో సాగించడం జరిగింది, అంతేకాకుండా ఆర్థిక సంవత్సరం గడిచి ఆరు నెలలు కావస్తున్న వాస్తవ లాభాలను ప్రకటించడంలో యాజమాన్యం విఫలమైందని మరియు లాభాలను వెంటనే ప్రకటించి అందులోంచి 35% లాభాలను వెంటనే కార్మికులకు అందజేయాలని కోరడం జరిగిందిగతానికి భిన్నంగా ఈ సంవత్సరం ఇప్పటికి లాభాలు ప్రకటించకపోవడం వల్ల సింగరేణి కార్మిక వర్గం అయోమయానికి గురవుతుందని వెంటనే దసరా పండుగను పురస్కరించుకొని ఎప్పుడు చెల్లించే విధంగా లాభాల వాటాను ఈ నెలాఖరు వరకు ప్రకటించకపోతే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టీబీజీకేస్ నాయకులు,కార్మికులు, పాల్గొన్నారు.

## మారినేని రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ జన్మదిన వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో శ్రీ మానస నాగలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారినేని రామకృష్ణ ఆధ్వర్యంలో శాసనసభ్యులు కాకర్ల సురేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మారినేని రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు అండగా నిలుస్తూ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి



అనాదికాలంలోనే నియోజకవర్గ ప్రజల మన్నలు పొంది తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు యువనాయకులు యువ గళం రథసారథి నారా లోకేష్ బాబు ఆశీస్సులతో శాసనసభ్యులుగా పోటీ చేసి నియోజకవర్గంలోని గతంలో ఏ శాసనసభ్యులకు రానటువంటి అత్యధిక మెజారిటీతో శాసనసభ్యులుగా ఎన్నికై నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని నిరుపేదలకు పేద బడుగు బలహీన వర్గాలకు మైనారిటీలకు ఎవరికి ఎటువంటి ఆపద వచ్చిన తానున్నాను అంటూ ఆపద్బాంధవుడు లాగా ప్రతి ఒక్కరిని ఆదుకుంటూ వారికి ఆర్థిక చేయూత అందించడమే కాకుండా వివిధ రూపాల్లో పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే తన సొంత నిధులతో అన్నా క్యాంటీన్ నిర్వహిస్తూ ఎందరో పేద ప్రజల ఆకలని తీరుస్తున్నారని కొనియాడారు. అటువంటి యువ నాయకులు శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని ఆయు ఆరోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉన్నత శిఖరాలు అధిరోహించి నియోజకవర్గ ప్రజలకు మరింతగా సేవలు అందించాలని అలాగే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చల్లా నాగయ్య, మల్లంపాటి కొండప నాయుడు, చల్లా బ్రహ్మయ్య చెరుకూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి అన్నా క్యాంటీన్ పునః ప్రారంభం పేదలకు ఆకలి తీర్చడం ఆనందంగా ఉంది ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి ఆర్ సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణం తీగల గొంది దిలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ ను కనిగిరి శాసన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా




శాసనసభ్యులు ఉగ్ర పేదలకు స్వయంగా ఆహారం వడ్డించారు. 2019 వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లను మూసివేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెండో విడతలో ఐదు రూపాయలకే భోజనం పెట్టడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడితే అన్నా క్యాంటీన్లు తిరిగి ప్రారంభిస్తామని ఎన్నికల హామీలో చెప్పిన మాటను నిలబెట్టుకున్నామని ఆయన తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన కన్నా లక్ష్మీ నారాయణ



సత్తెనపల్లి,(శుభోదయం న్యూస్):సత్తెనపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ.నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ గ్రామపంచాయతీ నిధులతో అంతర్గత సైడ్ కాలువలు శంకుస్థాపన, ఎన్టీఆర్ చెక్కుల పంపిణీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా లబ్ధిదారులకు.గృహాలు మరియు చెక్కుల పంపిణీ, గ్రామంలో నూతన గృహాలకు సీసీ రోడ్ల మరియు శంకుస్థాపన చేశారు. నందిగామ గ్రామంలో సచివాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛతా హి సేవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సచివాలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు నాగోతు శౌరయ్య,టిడిపి నాయకులు కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.40 లక్షల విరాళం.



తాడేపల్లి (శుభోదయం న్యూస్ )ఈస్ట్ రిపోర్టర్ : మంత్రి వర్యులు నారా లోకేష్ విరాళాన్ని అందజేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు, ఏపీ టెక్స్టైల్స్ మిల్స్ అసోసియేషన్, ఏపీ కాటన్ మిల్స్ అసోసియేషన్ ప్రతినిధులు.వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.40 లక్షల ఆర్థిక సహాయాన్ని ఏపీ టెక్స్టైల్స్ మిల్స్, ఏపీ కాటన్ మిల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలసి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గురువారం అందజేశారు. ఏపీ టెక్స్టైల్స్ మిల్స్ ప్రతినిధులు రూ.30 లక్షల ఆర్థికసాయాన్ని అందజేయగా, ఏపీ కాటన్ మిల్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.10.లక్షలను అందజేశారు. ఏపీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ స్వయంగా కలిసి రూ.40 లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించాలి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు,

ఎం.ఎల్.ఎ చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి అభివృద్ధి సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జహీరాబాద్ ఎంపీ జిల్లా అభివృద్ధి కమిటీ చైర్మన్ సురేష్ కుమార్ సెట్కార్ తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వేగవంతంగా అమలు చేయాలని కోరారు.జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై ప్రభుత్వం కఠినంగా వివరిస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ సంజీవరెడ్డి తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి




పటాన్చెరు, (శుభోదయం న్యూస్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కుడిచేతిని విరగొట్టిన దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అన్నారు, ఇటీవల మెదక్ జిల్లా శివంపేట మండలం కొంతంపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం కుడి చేతి బాగాన్ని దుండగులు ధ్వంసం చేసి అవమానించారాని ప్రభుత్వం పోలీసు యంత్రాంగం వెంటనే దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వమే విగ్రహాన్ని పునర్ ప్రతిష్టించాలని దాసరి లక్ష్మయ్య రాష్ట్ర అధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, జిల్లా ఉన్నత అధికారులను, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమును డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల దళిత బహుజన సంఘాల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బిఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి పిలుపునించిన కూటమి ప్రభుత్వం



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా, సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకు ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని.ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు వారం రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అందులో భాగంగా శుక్రవారం,కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని కొత్తపల్లెపాలెం గ్రామంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తునట్టు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు ఈ కార్యక్రమానికి సచివాలయం సిబ్బంది,వివిధ శాఖలకు సంబందించిన మండల స్థాయి అధికారులు తెలుగుదేశం, బీజేపీ, జనసేన, పార్టీల నాయకులు హాజరుకావాలని తెలిపారు.

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కలిసిన ఎస్ఐ కే. మాధవరావు



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : హనుమంతునిపాడు మండల నూతన ఎస్సైగా గురువారం కే మాధవరావు బాధ్యతలు చేపట్టడం ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్ర పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు.




## భూసమస్యలకు దరఖాస్తులు అందజేయండి

పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : భూసమస్యల పరిష్కారానికై మండలం లోని ఆయా గ్రామాల ప్రజలు సంబంధిత పత్రములతో ధరఖాస్తులను స్థానిక తహశీల్దార్ కార్యాలయములో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అందజేయాలని పాపన్నపేట తహసీల్దార్ సతీష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.సకాలంలో సంబంధిత సమస్యలను పరిష్కారిస్తామని అన్నారు.

## 'ఏకదంతా సేవా కమిటీ' ఆధ్వర్యంలో ఘనంగా "నవగ్రహ లక్ష్మీ గణపతి హెూమం" కార్యక్రమం!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): 17వ వార్షిక గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా టంగుటూరు వాణి నగర్ లోని 'ఏకదంతా సేవా కమిటీ' వారి ఆధ్వర్యంలో 'నవగ్రహ లక్ష్మీ గణపతి హెూమం' దీక్షా దక్షతలతో జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్థానిక గణపతి స్వామివారి అర్చకులైన బ్రహ్మశ్రీ ఆదిమూలం శివ




కుమార స్వామి వారి ఆధ్వర్యంలో వారి అర్చక బృందం ఈ హెూమ పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ పవిత్ర హెూమ పూజా కార్యక్రమంలో ఏకదంతా సేవా కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా శివ కుమార్ స్వామి మాట్లాడుతూ రైతులకు పాడిపంటలు సుభిక్షంగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని, అందరూ అభివృద్ధిలోకి రావాలని కాంక్షిస్తూ ఈ పవిత్ర హెూమ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభ పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని, భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు గావించడం జరిగింది.

## అసత్య ప్రచారాలే వైయస్ జగన్మోహన్ రెడ్డి అస్త్రాలు..! : మంత్రి డోల ధ్వజం



టంగుటూరు, (శుభోదయం న్యూస్): అసత్య ప్రచారాలే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అస్త్రాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామి గురువారం జరిగిన మీడియా సమావేశంలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మనుషులంటూ చెప్పుకునే వాలంటీర్ల వ్యవస్థతో వెట్టి చాకిరీ చేయించుకున్న వైఎస్ జగన్, 2023 ఆగస్టు నెల నుండి వారిని రెవెన్యూవల్ చేయలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా ఎన్నికల సమయంలో వాలంటీర్ల చేత బలవంతపు రాజీనామాలు చేయించారన్నాని ఆరోపించారు. తదనంతరం వచ్చిన తమ కూటమి ప్రభుత్వంలో వాలంటరీ వ్యవస్థ పై ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని మంత్రిమండలిలో చర్చించామన్నారు. వాలంటీర్లకు జగన్ చేసిన మోసాన్ని ఆ వ్యవస్థ గమనించాలన్నారు. ఇదిలా ఉండగా సచివాలయ ఉద్యోగులకు, వాలంటీర్లకు సాక్షి దిన పత్రిక కొనుగోలుకు సంబంధించి, రెండు సంవత్సరాల్లో 205 కోట్ల పైచీలకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం ప్రజాధనాన్ని కొల్లగొట్టడమేనన్నారు.

## పేదలకి అన్ని రకాలుగా శ్రీ కామాక్షి హాస్పటల్ సేవలు కొనసాగిస్తాం : డాక్టర్ తాడివలస దేవరాజు




చీరాల, (శుభోదయం న్యూస్):అన్నదానం అన్ని దానాల కన్నా ఎంతో గొప్పదని మరియు పేదలకి అన్ని రకాలుగా శ్రీ కామాక్షి హాస్పటల్ తరపున సేవలను అందిస్తామని తెలియజేసిన డాక్టర్ తాడివలస దేవరాజు. చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు గల ఓల్డ్ బ్లాక్ ఎంట్రెన్స్ నందు హాస్పటల్ కు వచ్చు రోగులకు ప్రతి రోజూ శ్రీ చైతన్య నిత్య అన్నదాన కార్యక్రమం వెంకన్న బాబు ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపర్డెంట్ సుభాషిని సూచనలతో నిర్వహిస్తు వున్నారు. ఈరోజు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ తాడివలస దేవరాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వెంకన్న బాబు, వెన్నెలకంటి శర్మ, నగిల్ల రమేష్ పాల్గొన్నారు



# ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ముందస్తు చర్యలు

## ఇబ్రహీంపట్నంలో మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు




ఇబ్రహీంపట్నం, (శుభోదయం న్యూస్) వెస్ట్ రిపోర్టర్ : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నంలో ఎమ్.వి.ఆర్ కళ్యాణమండపంలో గురిజాల లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా) వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు గురువారం ప్రారంభించారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి



అక్కల రామ్మోహనరావు గాంధీ, బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకోటేశ్వరరావు బాల, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల కొరత సమస్య ఉందన్నారు.దీనిపై మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు నారాయణ గారికి ఇప్పటికే వినతిపత్రం సమర్పించినట్లు వెల్లడించారు. మరోసారి మంత్రి గారిని కలసి సమస్యను వివరిస్తానన్నారు. దాతలు ఇచ్చిన సొమ్మును వాడి ఇతర ప్రాంతాల నుంచి మున్సిపల్ కార్మికులను రప్పించి కొండపల్లిలో పారిశుద్ధ చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఉచిత వైద్య శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మైలవరం నియోజకవర్గంలో విషజ్వరాల నివారణకు విస్తృతంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఏ కొద్దిపాటి జ్వరం వచ్చినా ముందస్తుగా రక్తపరీక్షలు చేయించుకుని తగు చికిత్సలు పొందాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖాధికారులు, సిబ్బంది కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో సర్వేలు నిర్వహించి ప్రజారోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. మిత్ర మల్టీస్పెషాలిటీ, శ్రీ ప్రత్యూష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ ఆసుపత్రుల వైద్యులు ఇక్కడి రోగులకు వైద్యసేవలు అందించారు.వైద్య శిబిరం నిర్వాహకులు కోడూరు మనోజ్ కుమార్ (కన్నా)ను ప్రత్యేకంగా అభినందించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన క్యాంపులో గుండె, ఫిట్స్, వెన్నుముక సమస్యలు, తలనొప్పి, బి.పి. షుగరు, ఇ.సి.జి, ఎత్తు, బరువు, పల్స్, టెంపరేచర్ మరియు ఇతర జనరల్ పరీక్షలు చేశారు. స్త్రీలు, పిల్లల వ్యాధులకు పరీక్షలు చేసి ప్రత్యేక సేవలను అందించారు. అవసరమైన వారికి మందులు, పండ్లు ఉచితంగా అందజేశారు. ప్రభుత్వంతో పాటు సొంత గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ట్రస్టులు, స్వచ్ఛందసంస్థలు, దాతలు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వరద ప్రభావం నుంచి త్వరితగతిన ఉపశమనం కలిగేందుకు ప్రజలకు సేవలు అందించిన ఎన్డీఏ మహాకూటమి శ్రేణులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, మీడియాకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.

# తానా సహకారంతో వరదబాధితులకు సహాయం అందచేత



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : సింగ్ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా ) సహకారంతో సెంట్రల్ నియోజకవర్గ తెలుగు మహిళ ఆధ్వర్యంలో విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ వరద బాధితులకు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గారు,సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరావు గారి చేతుల మీదగా 300 మంది మహిళలకు వంట సామాగ్రి 5కేజీ బియ్యం,1కేజీ గోధుమ పిండి, 1లీటర్ వంట నూనె,1కేజీ కందిపప్పు,1కేజీ చెక్కెర పప్పు, 100గ్రా పసుపు,కారం,ఉప్పు కిట్లను అందజేయడం జరిగింది. వరదల్లో నష్టపోయిన చిరు వ్యాపారులకు,చిన్న చిన్న షాపులు ఉండే



వారికి రూ.25 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం,ఇల్లు మునిగిపోతే ఇంటికి ఇస్తాం,షాపుకి ఇస్తాం రెండిటికీ వరదల వల్ల ఇతర ప్రాంతాల్లో నష్టపోయిన ప్రతి కుటుంబానికి రూ.10 వేలు, గతంలో కేవలం రూ.2 వేలు ఇచ్చే వారు,ఇప్పుడు దాన్ని రూ.10 వేలు విజయవాడ వరదల్లో మునిగిపోయి, ఫస్ట్ ఫ్లోర్ ఆ పైన ఉన్న ప్రతి ఇంటికి రూ.10 వేల ఆర్థిక సాయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తుంది అని విజయవాడ వరదల్లో గ్రౌండ్ ఫ్లోర్ లో మునిగిపోయిన ప్రతి ఇంటికీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తుంది అని,ఈరోజు ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ విదేశాల్లోని తెలుగు వారు అర్ధక సహాయం ,బట్టలు,వంట సామగ్రి వరద బాధితులకు అందజేస్తున్నారు అని వారికి బోండా ఉమ గారు కృతజ్ఞతలు తెలియజేశారు.సెంట్రల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ,పైడి శ్రీను,ఘంటా కృష్ణామోహన్, అన్వర్, భాష, గొట్టిముక్కల శేషం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా శ్రీసిటీ-రాక్‌వర్త్ పరిశ్రమ 13వ వార్షికోత్సవం

## స్థానికులకు ఉద్యోగాలు, ఉద్యోగుల పిల్లల చదువుకు సాయం పట్ల శ్రీసిటీ ఎండీ హర్షం




వరదయ్య పాలెం, (శుభోదయం న్యూస్ ):ఆఫీస్ ఫర్నిచర్ తయారీ అగ్రగామి సంస్థ రాక్‌వర్త్ సిస్టమ్స్ ఫర్నీచర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గురువారం శ్రీసిటీలోని తన అత్యాధునిక పరిశ్రమ 13వ వార్షికోత్సవాన్ని వేడుకగా జరుపుకుంది. 2011 సెప్టెంబరు 19 న కంపెనీ స్థాపన జరిగి, దశాబ్దం పాటు కంపెనీ వృద్ధి, నాణ్యత, నిబద్ధతకు సాక్ష్యంగా ఈ కార్యక్రమం సాగింది.

ఈ వేడుకలలో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సీఈఓ శైలేష్ కుమార్ సింగ్, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీరామ్ రాయన, ఇతర సిబ్బంది సమక్షంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన, మొక్కలు నాటడం సహా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శైలేష్ కుమార్ మాట్లాడుతూ, తమ సిబ్బంది అంకితభావం, కస్టమర్ల నమ్మకం, శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం సహకారం రాక్‌వర్త్ విజయానికి మూల స్తంభాలుగా పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలు, నాణ్యత పట్ల రాక్‌వర్త్ నిబద్ధతను స్పష్టం చేసిన ఆయన, భవిష్యత్తులో దేశీయ, అంతర్జాతీయ కార్పొరేట్, ప్రభుత్వ కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా విభిన్నమైన ఫర్నిచర్ తయారీని కొనసాగిస్తామని చెప్పారు.రాక్‌వర్త్ తన 13వ




వార్షిక దినోత్సవాన్ని జరుపుకోవడం శ్రీసిటీ కమ్యూనిటీకి గర్వకారణమంటూ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. నైపుణ్యం, కస్టమర్ సేవలో అద్భుత ప్రతిభతో ముందుకెళుతున్న రాక్‌వర్త్ సంస్థ, భారతదేశంలోను మరియు ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్రవేసిందన్నారు. రాబోయే రోజుల్లో భారతదేశ పారిశ్రామిక వృద్ధికి రాక్‌వర్త్ కీలక భాగస్వామ్యం అందిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓ కుటుంబంలా చక్కని పని వాతావరణంతో పాటు ఉద్యోగుల్లో హెచ్‌ఆర్ స్థాయి నుంచి క్రింది స్థాయి వరకు 90 శాతం స్థానికులు ఉండడం పట్ల రాక్‌వర్త్ యాజమాన్యాన్ని అభినందించారు. ఉద్యోగుల కుటుంబీకుల సంక్షేమం కోసం కూడా యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను ప్రశంసిస్తూ, ఇతర పరిశ్రమలు దీనిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. రాక్‌వర్త్ హెచ్‌ఆర్ మేనేజర్ రమేష్ ఉద్యోగుల తరుపున మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగాల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు మంచి స్నేహ పూర్వక పని వాతావరణం కల్పించినందుకు కంపెనీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వెనుకబడిన ప్రాంతంలో శ్రీసిటీని నెలకొల్పి ఈ ప్రాంత ఆర్థిక సామాజిక ప్రగతికి బాటలు వేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి తాము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు.

### ఉద్యోగుల పిల్లలకు ప్రత్యేక విద్యా సాయం..

ఈ వేడుకలో భాగంగా 18 మంది కంపెనీ ఉద్యోగుల పిల్లలకు విద్యా సాయం ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ మేరకు 20 వేల రూపాయల జీతం కంటే తక్కువ జీతం కలిగి వున్న ఉద్యోగుల పిల్లలకు సంబందించిన ప్రైవేట్ స్కూళ్ళు, కళాశాలల ఫీజు పూర్తిగా కంపెనీ చెల్లిస్తుంది. ఈ ఏడాది 18 మందికి ఈ సాయం అందించగా, వచ్చే విద్యా సంవత్సరంలో 100 మంది పిల్లలకు దీనిని వర్తింపజేయనున్నట్లు రాక్‌వర్త్ ఎండీ శైలేష్ కుమార్ సింగ్ ప్రకటించారు. అలాగే వార్షికోత్సవ వేడుకలలో కంపెనీలో దీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులకు, సాంస్కృతిక కళా ప్రదర్శనలలో ఉత్తమ ప్రతిభ చూపిన వారికి తగిన గుర్తింపుగా బహుమతులు అందచేశారు.

# మౌలిక వసతుల కల్పనకు కేంద్రం పెద్దపీట

## అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం : ఎంపీ పురందేశ్వరి వెల్లడి



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్) : దేశం అభివృద్ధి చెందాలంటే మౌలిక వసతుల కల్పన ముఖ్యమని భావించి రోడ్లు, రైల్వే, పోర్టులు, ఎయిర్ పోర్టులు, వంటి వాటిపై కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనిచేస్తోందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. స్థానిక జె ఎన్ రోడ్డులోని ఆమె నివాసంలో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు కోసం 3 లక్ష కోట్ల రూపాయిలు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. సంక్షేమానికి , దేశ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందన్నారు. గతంలో 11 వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్ దేశం ప్రధాని మోడీ హయాంలో 5 వ స్థానానికి వచ్చిందని, రాబోయే 5 ఏళ్లలో 3 వ స్థానానికి చేర్చాలని ప్రధాని చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని ఆమె సూచించారు.గ్రామ సడక్ యోజన 4 వ దశ లోభాగంగా 25 వేల గ్రామాల అనుసందానికి శ్రీకారం చుట్టారని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. రు. 50,600 కోట్లతో జాతీయ రహదారుల నిర్మాణం, 8 కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. అన్నదాతలైన రైతులకు కిసాన్ సమ్మన్ యోజన ద్వారా రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండిన నేరుగా రైతుల ఖాతాల్లో రు. 6వేలు రూపాయిలు మూడు విడతలుగా కేంద్రం అందిస్తోందని, ఇప్పటికే 17 వ విడతగా ఈమేరకు రైతుల ఖాతాల్లో జమచేసిందని ఎంపీ పురందేశ్వరి వివరిస్తూ, దీంతో 3 లక్షల కోట్ల రూపాయలతో 12 కోట్ల రైతులకి లబ్ధి చేకూరింద న్నారు. ఇప్పటికీ దేశంలో 60శాతం మంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని ఆమె గుర్తుచేశారు. మరోపక్క సహకార రంగం పునర్జీవించడం చేసే ప్రక్రియ కూడా ప్రారంభమైందని తెలిపారు. రైతుల కోరిక మేరకు ఉల్లి ఎగుమతి పన్ను శాతం 40 నుండి 20 శాతం కేంద్రం తగ్గించిందని అలాగే క్రుడ్ పామాయిల్, సోయా నూనె లపై దిగుమతి డ్యూటీ 12శాతం నుంచి 32 శాతానికి పెంచారని ఆమె తెలిపారు. హార్టి కల్చర్ కి ప్రత్యేక నిధి ఏర్పాటు చేశారని, మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు కల్పించే విధంగా పన్ను రాయితీ రు. 7 లక్షలు వరకు పెంచారని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కేంద్రం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా ఇప్పటివరకు దేశంలో నాలుగు కోట్ల 70లక్షల ఇళ్ళు మంజూరు చేయగా, ఇప్పుడు మరో మూడు కోట్ల ఇళ్ళను కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిందని ఆమె తెలిపారు. ఇందులో ఒక కోటి ఇళ్ళు అర్బన్ ప్రాంతంలో, రెండు కోట్ల ఇళ్ళు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తారని, అలాగే ఇళ్ళ నిర్మాణానికి కేంద్రం ఒక లక్షా 50వేల చొప్పున ఇచ్చే సొమ్ముకి రాష్ట్ర వాటాగా ముప్పై వేలు మొత్తం 1లక్షా 80వేలు ఇస్తుంటే, దాన్ని దాదాపు మూడు లక్షల రూపాయల వరకు పెంచినట్లు ఎంపీ పురందేశ్వరి వివరించారు. ..ఇళ్లపై సోలార్ ప్యానెల్ కి కేంద్రం సహకారం అందిస్తుందని, 35 సంవత్సరాల వారు 60 శాతం భారత్ లో ఉన్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కోసం ఏ ఏ రంగాల్లో ఏ స్కిల్ కావాలో స్కిల్ ట్రైనింగ్ అందించడం, ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 4 కోట్ల యువతకి ట్రైనింగ్ అందించే ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. అంతర్జాతీయ ఆర్థిక మందవ్యం చూస్తున్నాము, దేశంలో 7 శాతం అభివృద్ధి ఉందని, పెట్టుబడిదారులకు భారత్ అనుకూలం అన్నారు..దేశంలో మహిళలు దాదాపు 50 శాతం ఉన్నారని, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ ద్వారా మహిళలను చిన్న చిన్న పరిశ్రామికవేత్తలగా తీర్చిదిద్దుతున్నారని, అలాగే డ్రోన్ వాడకం పై అవగాహన కల్పిస్తున్నామని ఎంపీ పేర్కొన్నారు . రు.2500 కోట్ల రూపాయలతో కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్, గత ప్రభుత్వం నిర్లక్షం చేసింది పోలవరానికి 12, 500 రూపాయిలు మంజూరు, దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి 990 కోట్లు కేంద్రం భరించడానికి సిద్ధం అయ్యిందన్నారు. అమరావతి కి రు. 15 వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు . మూడు ముక్కలాట లాగా 3 రాజధానులు అంశం గత ప్రభుత్వం తెరపైకి తీసుకువచ్చారని తెలిపారు. స్టీల్ ప్లాంట్ అంశంపై లాభాల్లోకి కచ్చితంగా తీసుకువస్తామని కేంద్ర మంత్రి కుమారస్వామి ని కల్సి విన్నవించిన సందర్భంగా చెప్పారని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దీనిపై స్పష్టంగానే ఉన్నారని ఆమె తెలిపారు. .రైల్వే జోన్ కోసం సరైన స్థలం ఇమ్మంటే గతంలో పనిచేసిన వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని ఎంపీ పురందేశ్వరి పేర్కొంటూ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అనువైన స్థలాన్ని ఇవ్వడానికి ముందుకొచ్చిందన్నారు. త్వరలోనే రైల్వే జోన్ పట్టాలు ఎక్కబోతోంద న్నారు . రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం సహకారాన్ని అందిస్తుందనలన్నారు. రాజమండ్రి రైల్వేస్టేషన్ ఆధునీకరణకు రు.280 కోట్లు డీపీఆర్ కేంద్రానికి పంపించామని, ముఖ్యంగా ఈస్ట్ రైల్వే స్టేషన్ వైపు ఎక్కువగా అభివృద్ధి చేయాలని చేసిన ప్రతిపాదనలు ఆమోదం పొందబోతోందని, వచ్చే పుష్కరాల. నాటికి అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యమని ఆమె స్పష్టం చేసారు. రాజమండ్రి టు ఢిల్లీ, అయోధ్య, జైపూర్, కి విమానాలు నడపడానికి కేంద్రమంత్రికి ప్రతిపాదించారని తెలిపారు. విమానాశ్రయ నూతన టెర్మినల్ త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తో రాష్ట్రం, దేశంలో అభివృద్ధి సాధిస్తామన్నారు. అధిక మెజార్టీలు ఇచ్చి అత్యధిక స్థానాలు ఎన్డీయే కూటమికి ఇచ్చిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీ పురందేశ్వరి స్పష్టం చేసారు. స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్ (ఎస్.డి.ఆర్.ఎఫ్) నిధులు గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని ఆమె పేర్కొంటూ, ప్రస్తుత ప్రభుత్వం మంచి ప్యాకేజీతో వరద బాధితులను ఆదుకుందని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. భారతీయ జనతా పార్టీలో ప్రతి ఆరేళ్లకోసారి సంపూర్ణంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని, పాతవారి సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోవడంతో పాటు కొత్తవారిని చేర్చుకుంటామని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు అలాగే ప్రతి మూడేళ్లకొకసారి కొత్తవారిని చేర్చుకునే కార్యక్రమం ఉంటుందని ఆమె చెప్పారు. ఈనెల 2వ తేదీన ప్రారంభమైన సంపూర్ణ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రధాని మోడీ తొలి సభ్యత్వం తీసుకున్నారని ఆమె గుర్తుచేశారు. సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోందని ఆమె తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షుడు బొమ్ముల దత్తు, పార్టీ నాయకులు రేలంగి శ్రీదేవి, యెనుముల రంగబాబు, కాలెపు సత్యసాయిరాం, నర్శిపల్లి హారిక తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# యధేచ్ఛగా నిర్మాణాలు

## విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్న ప్లానింగ్ సెక్రటరీ వంశి

### ప్లానింగ్ సెక్రటరీ వంశిపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజా సంఘాలు



విశాఖ ఉమ్మడి జిల్లా (శుభోదయం న్యూస్):అనకాపల్లి జిల్లా పరవాడ మండలం కేంద్రమైన లంకెలపాలెం గ్రేటర్ విశాఖ 79 వార్డు లంకెలపాలెం నిర్మాణాలకు వంశీకి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్లానింగ్ ఇస్తున్నానంటూ ప్రభుత్వానికి గండి కొడుతున్న ప్లానింగ్ సెక్రటరీ వంశీ ఈయన ఎవరికీ చిక్కడు యదేచ్ఛగా ఎన్నో నిర్మాణాలకు అంతులేకుండా పోయింది. ఈయన ఒక పెద్ద అనకొండ లాంటివాడు జీవీఎంసీ



కమిషనర్ కే కట్టుకథ లలితాడు గవర్నమెంట్ ఆఫీసర్ అయినా సరే గవర్నమెంట్ కే వెన్నుపోటు పొడుస్తున్న వంశీ ఎవరైనా రీజన్ అడిగితే వాల్ చేతే తిరిగి తిట్లు తినిపిస్తున్నాడు ఈయన ఒక గవర్నమెంట్ జీతం తీసుకుంటున్నాడా లేక బోకరా పనిచేస్తున్నాడా అర్థం కాలే స్థితిలో మండిపడుతున్నారు. ప్రజా సంఘాలు కొన్ని కొన్ని నిర్మాణాలకు ప్లానింగ్ అప్రూవల్ లేకుండా వంశి తన సొంత నిర్ణయాలతో ఫేక్ ప్లానింగ్ అప్రూవల్ ఇచ్చినట్టుచూపించమని నిర్మాణ స్థానికులకు చెప్పుకొస్తున్న వంశీ. సచివాలయ వ్యవస్థలోని ఈయన ఒక మెన్ సూత్రధారి టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా ఇవ్వకుండానే నిర్మాణాలు చేపడుతున్న వంశీ ఇక్కడంతా జీవీఎంసీ కమిషనర్ తెలియకుండానే అవినీతిమయమై పోయింది. సచివాలయ వ్యవస్థ ఎందుకు అంటున్నారు. కనీసం బిల్డింగ్ ఇన్స్పెక్టర్ కనీసం పట్టించుకోను కూడా వల్లే ఇంతలా బరితెగిస్తున్న వంశీ. వెంటనే అధికారులే వంశి పై పూర్తి విచారణ చేసి విధుల నుంచి తొలగించాలని జివిఎంస్ కమిషనర్ని ప్రజాసంఘ నేతలు కోరుతున్నారు



# రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి పార్టీ కార్యకర్తలకు సుగవాసితోనే న్యాయం



సిద్ధవటం, సెప్టెంబర్19, (శుభోదయం న్యూస్): రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా సుగవాసి బాలసుబ్రమణ్యం కేటాయించడం కార్యకర్తలకు శుభ పరిమాణమని తెదేపా నేతలు ఆకుల పల్లె సుబ్బరాయుడు ఎద్దుల శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలియజేశారు పార్టీ ఓటమి చెందిన వ్యక్తులకే ఇన్చార్జిగా ప్రకటించడం తెలుగుదేశం పార్టీలో ఎప్పటినుండో వస్తున్న ఆలువాయితీ అని తెలియజేశారు సుగవాసి బాలసుబ్రమణ్యం కుటుంబం ఉమ్మడి కడప జిల్లాలో ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్న కుటుంబమని అలాంటి కుటుంబం నుండి పోటీ చేసిన వ్యక్తి సుగవాసి బాలసుబ్రమణ్యం పై కొంతమంది ఓర్వలేని రాజకీయాలు చేయడం తగదని బలిజల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పై బురద చల్లడం అందరూ గమనిస్తూ ఉన్నారని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా బలిజ సామాజిక వర్గానికి చెందిన సుగవాసి బాలసుబ్రమణ్యం ఇన్చార్జి కేటాయించడం బలిజల పై పార్టీకి ఉన్న విషయం మరోసారి రుజువు అయిందని అన్నారు.

# పౌష్టికాహారమే ఆరోగ్యానికి మేలు

-ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఎన్.శోభారాణి



సిద్దవటం, సెప్టెంబర్ 19, (శుభోదయం న్యూస్): పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఎన్.శోభారాణి అన్నారు.గురువారం మండలంలోని జంగాలపల్లె అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని గర్భవతులు,బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.గర్భవతులకు సామూహిక సీమంతం నిర్వహించి బాలామృతంతో పిండి వంటలు తయారు చేసి పిల్లలకు ఎలా తినిపించాలో తల్లులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏసీడీపీఓ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల ద్వారా లభించే పోషకాహారం క్రమం తప్పకుండా భుజించాలన్నారు. ముఖ్యంగా ఐదేళ్లలోపు చిన్నారులకు జింక్ ఫుడ్స్ పెట్టకూడదని కేవలం కూరగాయలు,ఆకుకూరలు, పండ్లు,చిరుధాన్యాలు విరివిరిగా వాడాలని శారీరక,మానసిక ఆరోగ్యానికి అవి ఎంతో తోడ్పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీవిద్య,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జ్యోతి ఇసుక అక్రమ రవాణాలో పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తినివారపు మోహన్ రెడ్డి



సిద్ధవటం, సెప్టెంబర్19, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం జ్యోతి ఇసుక డంపింగ్ యార్డు నందు జోరుగా ప్రతిరోజు ఇసుక మాఫియా అడ్డగోలుగా జరుగుతుందని సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి తన నివాసంలో గురువారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన జ్యోతి ఇసుక రవాణా పై మాట్లాడుతూ జ్యోతి ఇసుక డంపింగ్ యార్డ్ ప్రారంభోత్సవం రోజు సిద్ధవటం మండల పార్టీ అధ్యక్షులుగా నాకు ఎలాంటి పిలుపు లేదని కేవలం వారి ఆదాయాల కోసం వైసిపి పార్టీ నుండి టిడిపిలోకి వచ్చిన కొంతమందికి పిలిచి వాళ్ల చేత ఇసుక మాఫియా అడ్డగోలుగా చేస్తున్నారని ప్రతిరోజు ఇసుక మాఫియా జోరుగా జరుపుతూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ లక్షల రూపాయల్లో సంపాదించుకున్నారని సిద్ధవటం మండల ఎస్సై అదుపులోకి తీసుకున్న వ్యక్తుల ఫోన్ పే నెంబర్లు ఒకసారి చూడాలని వారి జాతకాలు బయటపడతాయని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తిగా ప్రజల్లో వ్యతిరేకత తెచ్చే విధంగా ఇసుక మాఫియా జరుగుతూ ఉందని అధికారులు ఇసుక డంపింగ్ యార్డ్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇసుక మొదలు పెట్టినప్పుడు నుండి కెమెరాలు తనిఖీ చేస్తే ఇంకా నిజాలు బయటపడతాయని ఆయన తెలియజేశారు కొంతమంది ఇసుక క్వారీలోకి తన సొంత కారులు వేసుకొని ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉంటున్నారని వారికి సంపాదన లేకుంటే ఇక్కడ ఎందుకు ఉంటారని ఆయన అన్నారు సిద్ధవటం మండల ఎస్సై చిరంజీవి తన సిబ్బందితో కలిసి అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న హిటాచిలు అక్కడ ఎవరు పెట్టారో లోతుగా విచారించాలని ఆయన అన్నారు ఒకటేసారి కోటీశ్వరుడు కావడానికి ఇసుక మాఫియాను ఎన్నుకున్నారని వీళ్ళు చేసే పనికి మా ప్రభుత్వానికి పూర్తిగా ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని ఇసుక మాఫియా చేసేవారు ఎవరి వర్గీయులు గా ఉన్నారో ఒకసారి మండలంలో ఉన్న కూటమి ప్రజా ప్రతినిధులు అందరు గమనించాలని ఆయన అన్నారు సిద్ధవటం మండల అధికారులు ఇసుక మాఫియా లోతుగా విచారించాలని ఆయన అన్నారు.

# మృతి చెందిన రైతు పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించిన కుప్పాల



సిద్ధవటం, సెప్టెంబర్19, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం బొగ్గుడి వారి పల్లి గ్రామపంచాయతీ పాలకొంఢ్రాయిని పల్లెలో రైతు కుప్పాల వెంకటసుబ్బయ్య (65) (అలియాస్) మీసాల వెంకటసుబ్బయ్య తన సొంత పొలంలో పంటకు నీళ్లు కట్టుతుండగా ఒక్కసారిగా ఛాతి నొప్పి రావడంతో పొలంలో చనిపోయినట్లు కుటుంబీకులు తెలియజేశారు మృతి చెందిన రైతు కుటుంబానికి గురువారం తెలుగుదేశం పార్టీ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మృతి చెందిన రైతు పార్టివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సమీప బంధువు రైతు కుప్పాల వెంకటసుబ్బయ్య చనిపోవడం మా కుటుంబానికి తీరనిలోటని రాష్ట్ర ప్రభుత్వం తరపున చనిపోయిన రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని తెలియజేశారు.

# పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు చేసిన డాక్టర్ దిలీప్



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : కారంపూడి మండలంలోని నరమాలపాడు గ్రామంలో గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. 19 గేదెలకు చూడు పరీక్షలు నిర్వహించి తిరగ కట్టే పశువులు, ఎదకురాని పశువులను గుర్తించి ఉచితంగా మందులు అందజేశారు. దూడలకు నట్టల నివారణ మందులు వేశారు ఈ సందర్భంగా కారంపూడి ఇంచార్జీ పశు వైద్యాధికారి డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ గేదెలు ఈనిన తరువాత 45 రోజుల నుంచి ఎదకు వచ్చేలా యాజమాన్య పద్ధతులు పాటించాలని పశుపోషకులను కోరారు. ఈ విధంగా చేయటం వల్ల ప్రతి ఏడాది కి ఒక దూడను పొందవచ్చు అని తెలిపారు.పాడి రైతులు యద లక్షణాలు గుర్తించడం ,గేదెలలో సరైన సమయంలో చూడి కట్టించడం తప్పనిసరిగా చేయాలన్నారుపశుసంవర్ధక శాఖ అందిస్తున్న వివిధ టీకాల కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకుడు మునుగోటి సత్యం, సంగం పాలకేంద్ర నిర్వాహకులు పొట్లదుర్తి కొండలు రావు, వాహన డాక్టర్ శివ,కారంపూడి మండలంలోని పశు వైద్య సిబ్బంది, మండలం లోని పశు సంవర్ధక సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు దివ్యాంగులు ఆహారం వాటర్ బాటిల్స్ పంపిణీ

వరద బాధితులకు మానవీయ కోణంలో దివ్యాంగులు

సాకారం: మారెళ్ల సుబ్బారావు

ఒంగోలు, (శుభోదయం న్యూస్): విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న వైయస్సార్ కాలనీ జక్కంపూడి నగర్ లో దివ్యాంగులు మద్రిపూడి ఏడుకొండలు. పృథ్వీరాజ్. నరసింహమూర్తి. నాగార్జున రావులతో కూడిన ప్రతినిధి బృందం పర్యటించి 500 మంది వరద బాధితులకు భోజనం ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారిని అభినందిస్తూ ఒంగోలు సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ షేక్ షాహనాజ్ ఆధ్వర్యంలో ఒంగోలు ట్రస్ట్ కార్యాలయంలో వారి ప్రతినిధి మద్రిపూడి ఏడుకొండలు కు దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేయడమైనది. ఈ సందర్భంగా జరిగిన సభలో పాల్గొన్న ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం సహకారంతోపాటు ఎందరో దాతృత్వం తో వరద బాధితులను ఆర్థికంగా వస్తు రూపంగా మానవత్వంతో సహకారం అందించారు దివ్యాంగుడు క్రాంతి మిత్ర అందుల సంక్షేమ సంఘం నాయకులు ఏడుకొండలు కు కనపడదు వినపడదు కానీ వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న వారికి మానవత్వంతో సహకారం అందించాలని వారి ఆలోచన ఎందరుకు స్ఫూర్తినిస్తుంది. ఏడుకొండలు కుష్టు రోగులకు కుష్టు రోగులకు దివ్యాంగులకు ఆయన సహకారం మరువలేనిదని తెలిపారు. వారి మిత్ర బృందంతో వెళ్లి వరద బాధితులను తమ వంతు సహకారం అందించడం గొప్ప విషయం అని తెలిపారు. సినీ నటులు బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షులు దన్నారపు మస్తాన్ రావు మాట్లాడుతూ దివ్యాంగులైన వీరు వరద బాధితులను ఆదుకోవడం సమాజంలో ఎందరుకు ఆదర్శమని మిగతా వారికి తీసిపోని విధంగా వీరు సమాజం సేవ చేయడం గొప్ప మానవతా సేవ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాష తో పాటు ట్రస్ట్ లోని దివ్యాంగులు పాల్గొన్నారు.







# కేటీఆర్ టెక్నో స్కూల్లో శ్రీ శారద శరన్నవరాత్రి ఉత్సవాలు




కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వెలసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుతామని స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతిరెడ్డి తెలిపారు.అక్టోబరు 03 తేదీ గురువారం నుండి అక్టోబర్ 12 తేదీ శనివారం వరకు శ్రీ శారద అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగును.ప్రతిరోజూ అమ్మవారికి ప్రాతః కాలమున అర్చన తదుపరి ఉదయం 9 గంటలకు విశేషంగా లక్ష్మీ గణపతి హెూమం మరియు చండీ హెూమము నిర్వహించబడును. మధ్యాహ్నం 1 గంటకు మంగళ హారతి తీర్థ ప్రసాద వినియోగం జరుగును.సాయంత్రం 6 గంటలకు శ్రీ శారద అమ్మవారికి విశేషముగా సువాసినులచే సామూహిక లలితా సహస్ర నామాలతో కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగును. తదుపరి మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం జరుగును.కావున భక్తులు పై పూజా కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ సందర్భంగా పూజలలో పాల్గొనే భక్తులు దేవస్థానం అర్చకులు వంశీకృష్ణశర్మను సంప్రదించ వలసినదిగా దేవస్థానం కమిటీ వారు తెలిపారు.

# పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన జె.వి.సంతోష్



పల్నాడు జిల్లా (శుభోదయం న్యూస్ ):అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) గా జె.వి.సంతోష్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో నంద్యాల జిల్లాలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా విధులు నిర్వహించి పదోన్నతి పొంది, పల్నాడు జిల్లాకు అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. నూతన అడిషనల్ ఎస్పీ ని పలువురు జిల్లా పోలీసు అధికారులు మర్యాద పూర్వకంగా కలిసారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్న ఎస్సై మహబూబ్ సుభాని



లింగసముద్రం, (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా లింగసముద్రం మండల పోలీస్ స్టేషన్ ఎస్సై షేక్ మహబూబ్ సుభాని కి రాబడిన సమాచారం మేరకు మండల పరిధిలో వున్నా వీరరాఘవునికోట గ్రామం లో మన్నేరు వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఎస్సై తన సిబ్బంది తో వీరరాఘవునికోట గ్రామ శివారులో అదుపులోకి తీసుకొని సదరు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేయడమైనదని తెలిపారు.

# కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ మార్కెట్ నిర్వహించిన డ్వాక్రా మహిళలు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలోని గురువారం (మెప్మా బజార్) అర్బన్ మార్కెట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ కే అనూష పాల్గొనడం జరిగింది ఇందులో భాగంగా పట్టణంలోని డ్వాక్రా మహిళలు వివిధ బ్యాంకులలో నుండి రుణాలు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు మరియు చిన్న చిన్న కుటీర పరిశ్రమల ద్వారా ఉత్పత్తులు చేస్తూ ఉంటున్నారు వారు చేసే ఉత్పత్తులు మెప్మా బజార్లో ప్రదర్శించి విక్రయిస్తారు. ఇందులో ప్రజలకు ఉత్పత్తులు తక్కువ ధరలకు అందుతాయి ఇక నుండి ప్రతి నెల మూడో వారం కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో అర్బన్ మార్కెట్ నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు.

# చెరువువాండ్లపల్లిలో గామ ఐక్య సంఘం వార్షికోత్సవ మహాసభ



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని ఒరవాయి గ్రామం చెరువు వాండ్లపల్లిలో గురువారం ఏ.పి.ఎం కే.రవీంద్ర ఆధ్వర్యంలో గ్రామ ఐక్య సంఘం వార్షికోత్సవ మహాసభ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా చెరువువాండ్లపల్లి గ్రామంలోని అన్నమయ్య గ్రామ మహిళా సంఘం సభ్యులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా 2023-24 సంవత్సరం ఆడిట్ నివేదికను ఏపీఎం రవీంద్ర సభ్యులకు తెలియజేశారు.గ్రామ మహిళా సంఘానికి వచ్చినటువంటి ఆదాయ,వ్యయాల నివేదికలను సభ్యులకు చదివి వినిపించారు.ప్రతి మహిళా సంఘం కూడా క్రమం తప్పకుండా ఆర్థిక లావాదేవీల నివేదికలను ప్రతినెల సంఘంలోని సభ్యులకు వివరించాలని ఆదేశించారు. సంఘానికి సంబంధించి పుస్తకాలు క్రమం తప్పకుండా పొందపరచాలన్నారు.అనంతరం గ్రామ సంఘంలో నూతన ప్రతినిధులను వివో సభ్యులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో సిసిలు కదిరప్ప, ఎఫ్.పి.ఓ సిసి ఆంజనేయులు, ఉమాదేవి, ప్రదీప్, పుష్పావతి, శోభారాణి,వివో లీడర్లు,సంఘం లీడర్లు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

ఎంపీడీవో శకుంతల



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా నేటి నుండి 25వరకు రాష్ట్రవ్యాప్తంగా "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా ఈ కార్యక్రమం పర్యవేక్షణ అధికారులుగా మండల స్థాయి అధికారులు ఉంటారని ఎంపీడీవో శకుంతల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు,నాయకులతో పాటు మండల స్థాయి అధికారులు కూడా పాల్గొంటారని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా ప్రతి ఇంటికి నియామకం కాబడిన సచివాలయ సిబ్బంది ద్వారా ప్రభుత్వం సాధించిన 100రోజుల ప్రగతిని తెలుపుటకు మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులతో పాటు సచివాలయ సిబ్బంది,మండల స్థాయి అధికారులు పాల్గొని ప్రభుత్వం 100 రోజుల ప్రగతిని ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు.ఇందులో భాగంగా నల్లచెరువు సచివాలయం-1,2 పర్యవేక్షణ అధికారిగా ఎంపీడీవో శకుంతల ఉంటున్నట్లు తెలిపారు.అల్లుగుండు గ్రామ పర్యవేక్షణ అధికారిగా తహసిల్దార్ రవికుమార్,పి కొత్తపల్లి గ్రామ పరిధిలో ఆర్ డబ్ల్యు ఎస్ సహాయక ఇంజనీర్ కె.మద్దయ్య, ఏం. అగ్రహారం పంచాయతీ నందు ఏపిఓ మంజుల,పంతలచెరువు గ్రామపంచాయతీలో మండల విద్యాధికారి-2 చెన్నకేశవ కుమార్, కే.పూలకుంట గ్రామ పరిధిలో మండల వ్యవసాయ అధికారి భారతి,తలమర్లవాండ్లపల్లి పంచాయతీ నందు మండల విద్యాధికారి-1 తిరుపాల్ నాయక్, ఒరవాయి గ్రామపంచాయతీ నందు వెలుగు ఏ.పి.ఏం. రవీంద్ర,ఉబిచర్ల గ్రామపంచాయతీ నందు పశువైద్యాధికారి మల్లికార్జున కార్యక్రమ పర్యవేక్షణ అధికారులుగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తమ పంచాయతీలోని నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.ఈ విషయాన్ని తమ తమ గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పంచాయతీ పరిధిలోని ప్రజాప్రతినిధులకు నాయకులకు తెలియపరచి కార్యక్రమానికి ఆహ్వానించాలని తెలిపారు.




# నాకు న్యాయం చెయ్యాలి

బుచ్చయ్యపేట (శుభోదయం న్యూస్) : మండలంలో వడ్డాది సెక్షన్ రాజం సబ్ స్టేషన్ లో ఆర్ భీమవరం గ్రామానికి చెందిన రొంగలి నర్సింగరావు రాజం సబ్ స్టేషన్ లో స్విఫ్ట్ ఆపరేటర్ గా సుమారు 9 సంవత్సరములు పైబడి పని చేస్తూ గత ఫిబ్రవరి నెల 17 తారీకు 2024వ సంవత్సరంలో అనారోగ్యంతో మరణించడం జరిగిందని ఆయన భార్య రొంగలి రామలక్ష్మి తన పిల్లలకు తనకు న్యాయం చేయాలని గురువారం రాజాం సబ్ స్టేషన్ ఎదుట నిరసన తెలిపారు. తన భర్త చేసిన ఉద్యోగం తన కుటుంబ సభ్యులకు కాకుండా వేరే మండలానికి చెందిన వ్యక్తి కి కేటాయించడంతో బుచ్చయ్యపేట మండలంలోని పలు గ్రామాలనుంచి అధిక సంఖ్యలో ప్రజలు ఘటనా స్థలానికి చేరుకుని ఆమెకు సంఘీభావం తెలిపి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు మరియు ప్రభుత్వం ఆ షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగం నా కుటుంబ సభ్యులకు ఇప్పించమని కోరినప్పటికీ ఆ ఉద్యోగం రావికమతం మండలం దొండపూడి గ్రామానికి చెందిన వ్యక్తికి రాజం సబ్ స్టేషన్ లో జాయిన్ కావడానికి అనుమతులు ఇచ్చారని ఇంత దారుణంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి విద్యుత్ శాఖకు కనువిప్పు కలిగే వరకు తన భర్త విధులు నిర్వహించిన రాజాం సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తాన అని ఉద్యోగం కల్పించకపోతే తాను తన పిల్లలు తో కలిసి సబ్ స్టేషన్ ముందే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించారు.

# అకాల వర్షం తో అన్నదాతలు హర్షం



బుచ్చయ్యపేట(శుభోదయం న్యూస్): మండలం వడ్డాది బూచియ్యపేట,సీతియ్య పేట,రాజం తదితర ప్రాంతాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది.రోజంతా ఎండతో అల్లాడిన ప్రజానీకానికి సాయంత్రం ఉపశమనం లభించింది.వేసవిని తలపించే విధంగా సాయంత్రం వరకు ఎండ కాసింది.ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారిపోయి ఉరుములు మెరుపులు పిడుగుల తో కూడిన భారీ వర్షం కురిసింది.లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.వాతావరణం చల్లబడింది. వరి రైతులు అనడం వ్యక్తం చేస్తున్నారు

## పూర్వంనుంచికష్టాన్ని నమ్ముకున్న గీతకార్మికులకు వైన్ షాపులు కేటాయించండి

### సీనియర్ బీసీ నాయకులు ఉప్పాల మురళి గౌడ్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 19: బాపట్ల జిల్లా గౌడ సంఘం సీనియర్ నాయకులు బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ సమావేశం నిర్వహించారు:ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం అధికారంలో రావడానికి బీసీ లో ఉన్న మేము గీత కులాలు గా ఉన్నటువంటి గౌడ సామాజిక వర్గం, సహా కులాలు ఎక్కువశాతం పార్టీకి వెన్నుదన్నుగా నిలిచి పార్టీ అధికారం రావడానికి కృషి చేసాయి ఇక అనాదిగా ఎప్పటినుంచో మా కులవృత్తి వస్తూ ఉంది మా పూర్వీకులు అప్పటిలో ఈ మధ్యము సారా వివిధ రకాల పానీయాలు లేని ముందు మా గౌడ గీత వృత్తిదారులు పురాతనం నుండి జిలుగు తాటి ఈత చెట్లను గీసి కల్లుని సేకరించి విక్రయాలు కొనసాగించేవారు, కార్యక్రమం లో బ్రిటిష్ వారి కాలంలో విదేశీ మద్యం ప్రవేశించి మా పూర్వీకుల పొట్ట కొట్టిన మాట వాస్తవం, తదుపరి కాలంలో వారిని వాహిని సారా రావటం దుకాణాలు విరివిగా రావడం గీత వృత్తి మరుగునపడిన మాట వాస్తవం ఇది గుర్తించిన అధినేత చంద్రబాబు నాయుడు ఎలక్షన్స్ సమయంలో గౌడ గీత వృత్తిదారులకు 15% వైన్ షాపుల్లో రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించారు,దానికి మేము మిక్కిలి సంతోషించి 20%గా షాపులను కేటాయించి ఈ యొక్క గౌడ గీత వృత్తిదారులను ఆర్థిక చైతన్యం కల్పించాలని కోరుకుంటూ ఈ నూతన మద్యం పాలసీకి సంబంధించి కొన్ని సూచనలు మీ ముందుకు ఉంచడం జరుగుతుంది 1) గౌడ, గీత కులాలకు కి కేటాయించిన షాప్స్ కు నాన్ రిఫండ్ అమౌంట్ 1 లక్షకు కుదించాలి2) ఏ నియోజకవర్గం వారు ఆ నియోజకవర్గ లోని షాప్ లకు మాత్రమే అర్హులు3) మొదటి ప్రాధాన్యత గీత కార్మికులకురెండొవ ప్రాధాన్యత క్రింద పావర్టీ లో వున్నా గౌడల కు కేటాయించాలి (ఆదాయం సర్టిఫికెట్ ) 4) అలాగే మార్జిన్ పర్సెంటేజీ లో గౌడు లకు ఎక్కువ మొత్తం లో ఇవ్వాలి,5) గౌడ, శెట్టిబలిజ ఈడిగ శ్రీశైనా యాత కులాల సర్టిఫికెట్ వున్నవారికి మాత్రమే ఈ షాప్ లు పొందెందుకు అర్హులు గా చెయ్యాలి6) ఈ షాప్ ల కాల వ్యవధి 5 ఏళ్ళు ఉండేవిధం గా చర్యలు చేపట్టాలి7) నూతన పాలసీ లో నూతనంగా బార్ %ఄ% రెస్టారెంట్ లు కూడా అవకాశం కల్పించాలని కోరారు అదేవిధంగా గౌడ జేఏసీ నాయకులు మంత్రి కొల్లు రవీంద్ర కి గీత కార్మికుల మేలు కొరకు వినతి పత్రం అందజేయడం సంతోషదాయకమన్నారు దానికి ప్రతిఫలమే గీత కార్మికులకు వైన్ షాపులు కేటాయించడం అన్నారు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 19: గణనాథుల విగ్రహాలను ఏర్పాటు చేసి అనేక రోజులపాటు ప్రత్యేక పూజలు అందించి నిమజ్జనానికి స్వామివారిని తరలిస్తున్న పెద్ది సుబ్రహ్మణ్యం బ్రదర్స్ ను అభినందిస్తున్నానని మాజీ ఎమ్మెల్సీ,బీజేపీ రాష్ట్ర నాయకుడు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బాపట్ల పట్టణం చిల్ రోడ్ వద్ద వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణనాథులను ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద అన్నం సతీష్ ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కనక తప్పెట్లతో స్వామివారి వద్దకు సతీష్ ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికారు.

## మద్యం సేవించి ఆటోలు నడిపితే కఠిన చర్యలు

### ఎస్ ఐ కే ఎం లింగన్న



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మద్యం సేవించి ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల ఎస్.ఐ.కే.ఎం.లింగన్న హెచ్చరించారు.గురువారం మండల కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆటోలలో పరిమితికి మించి జనాలను ఎక్కిస్తే చర్యలు తప్పవన్నారు. ఆటో డ్రైవర్ల ప్రతి ఒక్కరూ తమ వాహనానికి సంబంధించిన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ వాళ్ళు తప్పేసరిగా కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అరికట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డాదిలో స్వచ్ఛత హి సేవా ర్యాలీ



బుచ్చయ్యపేట (శుభోదయం న్యూస్): మండలం వడ్డాది గ్రామంలో 3 వ రోజు పంచాయతీ ఈవో లోవరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా ర్యాలీ కస్తూరిబాయ్ స్కూలు విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈవో లోవ రాజు మాట్లాడుతూ మన చుట్టూ పరిసరాల్లో పరిశుభ్రతం గా ఉంచుకోవాలని కోరారు, నేను పరిశు భ్రంగా ఉంటాను నా చుట్టుపక్కల వాళ్ళు కూడా పరిశుభ్రతంగా ఉంచుతాను అనే నినాదాలు చేశారు రోడ్ల పై చెత్త ఎవరు వేయకూడదన్నారు, ఆ చెత్తతో ఏరువువేస్తే పంటలు మంచిగా పండుతాయి అన్నారు, దేశ సేవ ప్రధానమంత్రి మోడీ అభిప్రాయాన్ని ఆశయాన్ని నిలబెడదామన్నారు. మన ఆరోగ్యం గా ఉంటే మన దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు ఈ కార్యక్రమం లో పంచాయతీ సిబ్బంది కస్తూర్బా ప్రత్యేక అధికారి కోసూరి అన్నపూర్ణ వైద్య సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరణ




హనుమంతుని పాడు, (శుభోదయం న్యూస్ ): పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా కె.మాధవరావు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ కె.మాధవరావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్కకృషిచేస్తామన్నారు.అసాంఘికకార్యక్రమాలు,జూదం,ట్రాఫిక్ సమస్యలు,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ల ఆవిష్కరణ



రెంటచింతల(శుభోదయం న్యూస్): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబరాలు - 2024 గోడపత్రికలను గురువారం తుమృకోట జడ్పీ పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్నాడు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జె.వి.కె.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, భావితరాల శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలను జన విజ్ఞాన వేదిక నిర్వహిస్తోందన్నారు. సెప్టెంబర్ 25 న పాఠశాల స్థాయిలో, అక్టోబర్ 1న మండల స్థాయిలో, జిల్లాస్థాయిలో అక్టోబర్ 25న, రాష్ట్రస్థాయిలో నవంబర్ 9,10వ తేదీలలో నిర్వహిస్తామన్నారు. తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నిర్వహించే ఈ పోటీ పరీక్షల్లో 8,9,10 వ తరగతులు చదువుతున్న విద్యార్థులు పాల్గొనటానికి అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు మరిన్ని వివరాలకై పాఠశాల ప్రధానోపాధ్యాయులను లేదా జన విజ్ఞాన వేదిక కార్యకర్తలను గాని సంప్రదించవచ్చున్నారు. కార్యక్రమంలో కాసు శౌర్రెడ్డి తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఏ తమీం అన్సారియా ఆదేశాల మేరకు స్వచ్ఛత హి 2024 సేవ కార్యక్రమం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో గురువారం స్పెషలాఫీసర్ కే సజన అధ్యక్షతన నిర్వహించినారు. ఈ సందర్భంగా షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల యొక్క ఉపయోగం, పర్యావరణ పరిరక్షణ యొక్క ఉపయోగాలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు త్రాగునీరు, పారిశుధ్యం పై అవగాహన కల్పించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌కు భారత ఆయుధాల మళ్లింపు..! విదేశాంగశాఖ క్లారిటీ



ఇంటర్నెట్ డెస్క్: ఉక్రెయిన్ యుద్ధంలో భారత్‌కు చెందిన మందుగుండు సామగ్రి వినియోగిస్తున్నారంటూ అంతర్జాతీయ మీడియా ఏజెన్సీ రాసిన కథనాన్ని భారత్ తప్పుపట్టింది.అది పూర్తిగా ఊహాజనితం, తప్పుదోవ పట్టించేదిగా ఉందని పేర్కొంది. సైనిక, ద్వంద్వ వినియోగ సామగ్రి ఎగుమతుల్లో అంతర్జాతీయ నిబంధనలు పాటించడంలో భారత్‌పై ఇప్పటివరకు ఎటువంటి మచ్చ లేదని స్పష్టం చేస్తూ భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది.చర్చలు, సంప్రదింపుల ద్వారా విభేదాలు పరిష్కరించుకోవాలంటూ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం విషయంలో భారత్ స్వతంత్ర వైఖరిని ప్రదర్శిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే భారత్‌కు చెందిన శతఘ్ని తూటాలు ఉక్రెయిన్ వినియోగిస్తోందని అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ ఓ కథనాన్ని ప్రచురించింది. భారత్‌కు చెందిన ఆయుధాల తయారీ సంస్థలు అమ్మిన షెల్స్‌ను ఐరోపా కస్టమర్లు ఉక్రెయిన్‌కు దారిమళ్లించారని దాని సారాంశం. దీనిపై రష్యా అభ్యంతరం చెబుతున్నప్పటికీ.. ఆ వాణిజ్య కార్యకలాపాలను అడ్డుకునేందుకు భారత్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని సంబంధిత వర్గాలను ఉటంకించింది.

## తప్పుడు కథనాలతో..

### భారత్‌పై బురద చల్లేందుకు యత్నిస్తున్న అంతర్జాతీయ మీడియా!



భారతదేశం నుంచి మందుగుండు సామగ్రి ఉక్రెయిన్‌కు చేరుతోందని అంతర్జాతీయా వార్తా సంస్థ రాయిటర్స్ కథనంపై భారత ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.రాయిటర్స్ నివేదికపై మీడియా ప్రశ్నలకు విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ.. 'మేము రాయిటర్స్ నివేదికను చూశాం. ఇది ఊహాజనిత, తప్పుదారి పట్టించే వార్త. ఇది భారతదేశ నిబంధనల ఉల్లంఘనను సూచిస్తుంది. దీనిని ఖండిస్తున్నాం." అని పేర్కొన్నారు.ఐరోపా దేశాలకు పంపిన రక్షణ వస్తువులు ఉక్రెయిన్‌కు చేరుతున్నాయని రాయిటర్స్ నివేదిక పేర్కొంది. ఉక్రెయిన్‌కు సంబంధించిన రాయిటర్స్ నివేదికను భారత్ తిరస్కరించింది. ఈ వార్తల కారణంగా భారత్, మిత్ర దేశం రష్యా మధ్య చిచ్చు రేగే అవకాశం ఉంది. అయితే, మిలిటరీ మరియు ద్వంద్వ వినియోగ వస్తువుల ఎగుమతిపై అంతర్జాతీయ బాధ్యతలను పాటించడంలో భారతదేశం తప్పుపట్టలేని ట్రాక్ రికార్డ్ కలిగి ఉందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. అణ్వస్త్ర వ్యాప్తి నిరోధంపై తన అంతర్జాతీయ బాధ్యతలకు అనుగుణంగా, చట్టపరమైన నియంత్రణ ఫ్రేమ్‌వర్క్ ఆధారంగా భారత్ తన రక్షణ ఎగుమతులను కొనసాగిస్తోందని తెలిపింది. తుది వినియోగదారు జవాబుదారీతనం, ధృవీకరణతో సహా సంబంధిత నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తుందని పేర్కొంది.రాయిటర్స్ తన కథనంలో ఇలా పేర్కొంది. "భారత్, ఐరోపా ప్రభుత్వాల మధ్య జరిగిన డిఫెన్స్ ఇండస్ట్రీ ఒప్పందం ప్రకారం.. తయారైన షెల్స్ యూరప్ దేశాలకు పంపడం గమనార్హం. భారతీయ ఆయుధ తయారీదారులు విక్రయించే ఫిరంగి ఆయుధాలను యూరోపియన్ కస్టమర్లు ఉక్రెయిన్‌కు పంపారు. మాస్కో నుంచి వ్యతిరేకత ఉన్నప్పటికీ, వాణిజ్యాన్ని ఆపడానికి న్యూఢిల్లీ జోక్యం చేసుకోలేదు. మూలాలు, కస్టమ్స్ డేటా ప్రకారం.. రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మందుగుండు సామగ్రిని పంపే పని ఒక సంవత్సరానికి పైగా కొనసాగుతోంది. భారతీయ ఆయుధాల ఎగుమతి నియమాలు ఆయుధాల వినియోగాన్ని ప్రకటించిన కొనుగోలుదారులకు మాత్రమే పరిమితం చేస్తాయి. ఇందులో అక్రమ కొనుగోలు మరియు అమ్మకాలు జరిగితే భవిష్యత్తులో అమ్మకాలు ముగిసే ప్రమాదం ఉంది." అని రాయిటర్స్ పేర్కొంది.

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ బాంబు దాడులు



గత రెండు రోజులుగా లెబనాన్‌లో కమ్యూనికేషన్ పరికరాలు పేలుళ్లు హడలెత్తించాయి. ఆ ఘటనలో ఇప్పటి వరకు 37 మంది ప్రాణాలు కోల్పోయారు. 3000 మంది గాయపడ్డారు.ఈ పేలుళ్ల నుంచి ఇంకా తేరుకోకముందే తాజాగా దక్షిణ లెబనాన్‌పై బాంబుల వర్షం కురిసింది. దీంతో మరోసారి లెబనాన్ వాసులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఇజ్రాయెల్ ఈ దాడులకు పాల్పడినట్లుగా హిజ్బుల్లా చీఫ్ ప్రకటించారు.హిజ్బుల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. హిజ్బుల్లా.. పౌరుల గృహాలు ఆయుధాలుగా మార్చినట్లుగా తెలుస్తోంది. కింద సొరంగాలు తవ్వి.. పౌరులను మానవ కవచాలుగా ఉపయోగించుకుంటున్నట్లు సమాచారం.పేజర్, వాకీ-టాకీ దాడులను హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా ఖండించారు. "ఉగ్రవాద చర్య"గా పేర్కొన్నారు. లెబనాన్ వాసులు కమ్యూనికేషన్ పరికరాలను విడిచిపెట్టేశారు. అయితే ఈ దాడులపై ఇప్పటివరకు ఇజ్రాయెల్ స్పందించలేదు. మరోవైపు కమ్యూనికేషన్ పరికరాలను విడిచిపెట్టాలని ప్రజలకు లెబనాన్ పిలుపునిచ్చింది. విమానాల్లో కూడా ఉపయోగించొద్దని కోరింది. తదుపరి నోటీసు వచ్చే వరకు బీరుట్ విమానాశ్రయం నుంచి విమానాలలో వాకీ-టాకీలు మరియు పేజర్లను తీసుకెళ్లకుండా లెబనీస్ అధికారులు నిషేధించారు.అక్టోబర్ 7న హమాస్ హఠాత్తుగా ఇజ్రాయెల్‌పై దాడి చేసింది. కొందరిని బందీలుగా తీసుకుపోయింది. అప్పటి నుంచి ఇజ్రాయెల్ పగతో రగిలిపోతుంది. దాదాపు ఏడాది నుంచి హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తూనే ఉంది. ఇప్పటికే వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు.

## రెండో విడతలో 75 అన్న క్యాంటీన్ల ప్రారంభం..



రెండో విడతలో 75 అన్న క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. సెక్రటేరియేట్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించారు.రెండో విడత అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవంలో మంత్రి నారాయణ, తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్, గుంటూరు జెడ్పీ ఛైర్ పర్సన్, గుంటూరు జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అన్న క్యాంటీన్లల్లో టోకెన్లు తీసుకుని పేదలకు ఇచ్చారు సీఎం చంద్రబాబు. అనంతరం.. సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పేదలకు భోజనం వడ్డించారు. తర్వాత.. సీఎం చంద్రబాబు పేదలతో ఇంటరాక్ట్ అయ్యారు. భోజనం ఎలా ఉందంటూ అడిగారు.పేదలకు ప్రభుత్వం చక్కటి భోజనం పెడుతోందని మహిళలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం.. ఇదో పవిత్ర కార్యక్రమం అని అన్నారు. పేదలకు అన్నం పెట్టే కార్యక్రమాన్ని చేపట్టేలా ఈ పథకాన్ని ప్రారంభించాం.. పరిశుభ్రమైన, పౌష్టికాహారం పెట్టాలనే ఉద్దేశ్యంతో అన్న క్యాంటీన్లను ప్రారంభించామని ముఖ్యమంత్రి తెలిపారు. రూ.15తో మూడు పూటల అన్నం పెట్టే ఉద్దేశ్యంతో అన్న క్యాంటీన్లను ప్రారంభించామన్నారు. ప్రతి అన్న క్యాంటీన్లల్లో భోజనం చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. మరోవైపు.. వరద సాయం కోసం చిన్నారులు మొదలుకుని చాలా మంది విరాళాలు ఇచ్చారని అన్నారు. మంచికి స్థానం ఉందని దాతలు నిరూపించారని చంద్రబాబు పేర్కొన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి.. అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇవ్వాలి.. అన్న క్యాంటీన్ల కోసం సుమారు రూ. 150 కోట్లు ఖర్చు అవుతుందని సీఎం చెప్పారు.ఈ ఖర్చును ప్రభుత్వం భరించగలదు.. కానీ ప్రజల్లో సేవా స్ఫూర్తిని పెంచేలా చేయడం కోసం విరాళాలు అడుగుతున్నామని చంద్రబాబు అన్నారు. అన్న క్యాంటీన్ల మీద కూడా కొన్ని పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయి.. సేవా కార్యక్రమాల పైనా ఈ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. సేవా భావంతో పని చేసే కార్యక్రమాలను విమర్శలు చేయడం దివాలాకోరుతనమే అని తెలిపారు. ఏపీ చేపట్టిన వరద సహాయక చర్యలను దేశం మొత్తం గుర్తించిందని సీఎం పేర్కొన్నారు. మరోవైపు.. జల్ జీవన్ మిషన్ స్కీంను అన్ని రాష్ట్రాలు ఉపయోగించుకున్నాయని చంద్రబాబు తెలిపారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఏపీ మాత్రం జల్ జీవన్ మిషన్ వినియోగించుకోలేకపోయింది.. జల్ జీవన్ మిషన్ స్కీంను వినియోగించుకోకుండా రాష్ట్రానికి ద్రోహం చేశారని దుయ్యబట్టారు.